తీన్మార్
విలేకరులు కావలెను
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
9177108128, 9966847463

# తీన్మార్
నేటి వాస్తవాలు ... తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com
for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 283 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 25 జనవరి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## హామీల అమలుకు కదులుతున్న సర్కార్



### మెగా డీఎస్సీ నిర్వహణ కోసం కసరత్తు
### పార్లమెంట్ ఎన్నికల్లోపే నోటిఫికేషన్

2 లో..

## రాష్ట్రంలో పలువురు ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు, బదిలీలు

ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ సర్కార్



2 లో..

## ధరణి సమస్యలకు తమని బాధ్యుల్ని చేయద్దని కలెక్టర్ల విన్నపం

పలు సమస్యలను కమిటీ దృష్టికి తెచ్చిన జిల్లా కలెక్టర్లు



2 లో..

## సరికొత్త హంగులతో ముస్తాబైన గోల్కొండ కోట

కోట చరిత్రను కళ్లకు కట్టేలా సౌండ్, లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు



2 లో..

## ప్రభుత్వ శాఖల్లో అవినీతిపై స్పందించిన సీవీ ఆనంద్

నెటిజన్లతో పాటు ప్రభుత్వ వర్గాల్లోనూ హాట్ టాపిక్ గా మారిన స్పందించిన తీరు



2 లో..

## వరంగల్లో మరో సైన్స్ సెంటర్ ఏర్పాటుకు ఉప ముఖ్యమంత్రికి విజ్ఞప్తి



ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్ద పీట వేస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థలకు సంబంధించిన బడ్జెట్ అంచనాల రూపకల్పనపై సమావేశం ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో జరిగింది.

తెలంగాణ బ్యూరో, జనవరి 24 (తీన్మార్ న్యూస్):ఈ సమావేశానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ హాజరయ్యారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వైద్య ఆరోగ్య శాఖలో చేపడుతున్న కార్యక్రమాలు, వైద్య ఆరోగ్య శాఖ పనితీరు, కేంద్ర,

మిగతా 2 లో



## అర్జున అవార్డు గ్రహీతలను సన్మానించిన సీఎం రేవంత్

సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన విజేతలు

హైదరాబాద్, జనవరి 24 (తీన్మార్ న్యూస్): రాష్ట్రానికి చెందిన అర్జున అవార్డు గ్రహీతలు, ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన విజేతలు సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ప్రతి క్రీడాకారుడిని సీఎం రేవంత్ రెడ్డి పలకరించి వారి విజయాలు, భవిష్యత్తు టోర్నీలను అడిగి తెలుసుకున్నారు. విజేతలందరినీ సీఎం రేవంత్ శాలువాలతో సత్కరించి, వారి విజయాలకు గుర్తుగా పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ప్రతి క్రీడాకారుడు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, జాబితాను రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణలో క్రీడల అభివృద్ధికి తమ ప్రభుత్వం

మిగతా 2 లో




## జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తును ఖరారు

ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది ఈసీ

.. వివరాలు 2లో

## ఫేక్ కరెన్సీ ముఠా గుట్టు రట్టు

నకిలీ నోట్లతో ప్రజలను మోసగిస్తోన్న ఇద్దరు విదేశీయులు అరెస్ట్



తెలంగాణ బ్యూరో, జనవరి 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పోలీసులు ఫేక్ కరెన్సీ ముఠా గుట్టు రట్టు చేశారు. నకిలీ నోట్లతో ప్రజలను మోసగిస్తోన్న ఇద్దరు విదేశీయులను బుధవారం మల్కాజిగిరి ఎస్ వోటీ అరెస్ట్ చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు వెల్లడించారు. నిందితులు ఓ వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి అందులో రూ.లక్షకు రూ.5 లక్షలు ఇస్తామని ఆశ కల్పిస్తారని చెప్పారు. బాధితుల నుంచి డబ్బు తీసుకున్నాక వారిపై మత్తు మందు చల్లి పారిపోతారని అన్నారు. ప్రధాన నిందితులైన

మిగతా 2 లో



## ఎమ్మెల్సీల పిటిషన్‌పై స్టే ఇచ్చేందుకు హై కోర్టు నిరాకరన

తెలంగాణ బ్యూరో, జనవరి 24 (తీన్మార్ న్యూస్): గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పిటిషన్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ దాఖలు చేసిన

మిగతా 2 లో

# హామీల అమలుకు కదులుతున్న సర్కార్



తెలంగాణ బ్యూరో, జనవరి 24 (తీన్మార్ న్యూస్): ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీకి సిఎం రేవంత్ రెడ్డి వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఓ వైపు ఆరు గ్యారెంటీల అమలుపైనా కసరత్తు సాగుతోంది. ఇప్పటికే మూసేసిన పాఠశాలలను తెవాలని సిఎం రేవంత్ ఆదేశించారు., ఇందుకోసం మెగా డిఎస్సీ నిర్వహించాలని కూడా ఆదేశించారు. ఈక్రమంలో తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ముందడుగు పడింది. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు డీఎస్సీ అనుబంధ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ఈమేరకు పదవీ విరమణ చేయనున్న ఉపాధ్యాయుల వివరాలు సేకరిస్తోంది. ఈ సంవత్సరం మొత్తం 3,800 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు పదవీ విరమణ చేయనున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి వీరంతా 2021లోనే పదవీ విరమణ చేయాల్సి ఉండగా.. అప్పటి కేసీఆర్ ప్రభుత్వం రిటైర్‌మెంట్ వయసును మూడేళ్లు పెంచిన నేపథ్యంలో ఇప్పటి వరకు పనిచేస్తున్నారు. మార్చి నెలాఖరు నుంచి పదవీ విరమణలు ప్రారంభం కానున్నాయి. కొత్తగా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాల్సి ఉండటంతో పాఠశాల విద్యాశాఖ ఆయా గణాంకాలను సేకరించింది. గతేడాది ఆగస్టులో 5,089 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ ఖాళీల సంఖ్యను పెంచి 'మెగా డీఎస్సీ' చేపట్టాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే పాత నోటిఫికేషన్‌కు సుమారు మరో 5 వేల ఖాళీలను కలిపి అనుబంధ నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేలోపు అనుబంధ నోటిఫికేషన్ జారీ చేయాలని భావిస్తున్నారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు బోధించేందుకు దాదాపు 1,500 స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టులను కూడా భర్తీ చేయాలని అనుకుంటున్నారు. ఇప్పటికే పనిచేస్తున్న వారికి పదోన్నతులు తదితర వాటిపై ప్రభుత్వం నుంచి తుది నిర్ణయం రావాల్సి ఉంది. మొత్తానికి ముఖ్యమంత్రి వద్ద మరోసారి చర్చించి తుది ఆమోదం పొందాల్సి ఉందని.. తాము అంతా సిద్ధం చేసి ఉంచామని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఏడాది అత్యధికంగా హైదరాబాద్‌లో 370 మంది టీచర్లు రిటైర్ కానున్నారు. మేడ్చల్‌లో-260, ఖమ్మం-240, రంగారెడ్డి 210, సంగారెడ్డి-200, నిజామాబాద్‌లో-190 మంది ఉన్నారు. అతి తక్కువగా నారాయణపేటలో 40 మంది రిటైర్ కానున్నారు. రాష్ట్రంలో మొత్తం మంజూరైన ఉపాధ్యాయ పోస్టులు 1.22 లక్షలు కాగా... ప్రస్తుతం 1.03 లక్షల మంది పనిచేస్తున్నారు. అంటే పనిచేస్తున్న వారిలో ఈ సంవత్సరం 3.7 శాతం మంది రిటైర్ కానునున్నారు. మార్చి నెలాఖరులో 360 మంది పదవీ విరమణ చేయనుండగా.. జూన్‌లో అత్యధికంగా 700 మంది విశ్రాంత ఉపాధ్యాయులుగా మారనున్నారు. పదవీ విరమణ చేయనున్న మొత్తం ఉపాధ్యాయుల్లో 80 శాతానికిపైగా పురుషులే ఉన్నారు. ఇప్పుడు రిటైర్ అవుతున్నవారంతా 30 సంవత్సరాల కిత్రం నియమితులైనవారే ఉన్నారు.

## జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తును ఖరారు చేసిన కేంద్ర ఎన్నికల సంఘం




తీన్మార్ వెబ్ డెస్క్, జనవరి 24 (తీన్మార్ న్యూస్): సినీ నటుడు పవన్ కళ్యాణ్కు చెందిన జనసేన పార్టీకి ఈసీ గుడ్ న్యూస్ చెప్పింది. కేంద్ర ఎన్నికల సంఘం జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తును ఖరారు చేసింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. పవన్ కళ్యాణ్ జనసేనకు ఈసీ గాజు గ్లాస్ గుర్తును కేటాయించిన ఉత్తర్వులు ఈ మెయిల్ ద్వారా జనసేన సెంట్రల్ ఆఫీసుకు అందాయని ఓ ప్రకటనలో పార్టీ వెల్లడించింది. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులకు గాజు గ్లాసు గుర్తును కేటాయించాలని ఏపీ ఎన్నికల సంఘానికి కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. గత సార్వత్రిక ఎన్నికలు, ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లోనూ జనసేన అభ్యర్థులు గాజు గ్లాసు గుర్తుపైనే పోటీ చేయడం తెలిసిందే. మరోసారి ఎన్నికల్లో జనసేన అభ్యర్థులు గాజు గ్లాసు గుర్తుపైనే పోటీకి సిద్ధంగా ఉన్నారు. జనసేనకు గాజు గ్లాసు గుర్తు కేటాయింపు ఉత్తర్వు కాపీలను పార్టీ లీగల్ సెల్ ఛైర్మన్ ఇవన సాంబశివ ప్రతాప్ బుధవారం జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్కు అందజేశారు. జనసేన గాజు గ్లాస్ గుర్తును గతంలో ఈసీ రద్దు చేసింది. దాంతో పవన్ పార్టీకి ఇక గుర్తు ఉండబోదని ప్రచారం కూడా జరిగింది. అయితే జనసేన పార్టీ రిక్వెస్ట్ తో కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి వారికి గాజు గ్లాసు గుర్తును కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. త్వరలో జరగనున్న ఏపీ అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్ సభ ఎన్నికలకు జనసేన అభ్యర్థులు గాజు గ్లాసు గుర్తుపైనే పోటీ చేయనున్నారు. దాంతో జనసేనకు ఎన్నికల గుర్తు సమస్య తొలగిపోయింది. జనసేనకి ఎన్నికల గుర్తుగా మరోసారి గ్లాస్ ను కేటాయించినందుకు ఈసీకి పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఏపీలో టీడీపీ, జనసేన రాజకీయ పొత్తుతో బరిలోకి దిగుతున్నాయి. ఇదివరకే టీడీపీ అధినేత చంద్రబాబుతో జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ సమావేశమై ఉమ్మడి మేనిఫెస్టో, సీట్ల పంపకాలపై చర్చించారు. చివరగా సంక్రాంతి పండుగ సందర్భంగా ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి తొలిసారి పవన్ కళ్యాణ్ వెళ్లి భేటీ అయ్యారని తెలిసిందే. టీడీపీ నుంచి చంద్రబాబు, నారా లోకేష్, జనసేన నుంచి పవన్, నాదెండ్ల మనోహర్ ఆ భేటీలో పాల్గొన్నారు. జనసేన స్ట్రాంగ్ గా ఉన్న స్థానాల్లో సీట్లు కావాలని చంద్రబాబు దృష్టికి పవన్ తీసుకెళ్లారు. కానీ కాపు నేతలు మాత్రం సాధ్యమైనన్ని ఎక్కువ సీట్లు డిమాండ్ చేయాలని జనసేనానిపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. మరోవైపు బీజేపీ సొంతంగా పోటీ చేస్తుందా.. లేక వేరే ఏ పార్టీతో కలిసి ఎన్నికల బరిలోకి దిగుతుంది అనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. ఏపీ బీజేపీ నేతలు మాత్రం తమతో పొత్తు కోసం టీడీపీ నుంచి రిక్వెస్ట్ రావాలని జనసేన నేతలకు సూచించడం తెలిసిందే.

## ఫేక్ కరెన్సీ ముఠా గుట్టు రట్టు



**మొదటి పేజీ తరువాయి**

కోంబి ఫ్రాంక్, గోయిట సొంగాలు కామెరాన్, మాలి దేశాలకు చెందిన వారని పేర్కొన్నారు. వీరి వీసా గడువు ముగిసినా.. వారి దేశాలకు వెళ్లకుండా నకిలీ కరెన్సీతో మోసం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని వివరించారు. బోడుప్పల్ వాసి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని సీపీ తెలిపారు. పక్కా సమాచారంతో నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ముఠాలో మరో నిందితుడు పరారీలో ఉన్నాడని.. ఇద్దరు నిందితుల నుంచి రూ.25 లక్షల నకిలీ నోట్లతో పాటు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. దీని వెనుక ఇంకా ఎంత మంది ఉన్నారో పూర్తి స్థాయి విచారణ అనంతరం తెలుస్తుందని అన్నారు. బోడుప్పల్ వాసి అయిన బాధితుడికి ఓ వాట్సాప్ గ్రూప్ ద్వారా నోటిఫికేషన్ వచ్చింది. 'వెరిఫైడ్ క్లోన్ క్రెడిట్' అనే గ్రూపులో చేరి చాటింగ్ చేయడం ప్రారంభించాడు. అందులోని ఓ వ్యక్తి తన వద్ద నల్ల కరెన్సీ నోట్లు ఉన్నాయని.. అవి రసాయన ద్రావణంలో ముంచితే అసలు కరెన్సీగా మారుతాయని నమ్మబలికాడు. దీనికి సంబంధించి డెమో కూడా ఇచ్చారు. దీంతో బాధితుడు వారిని నమ్మి రూ.5 లక్షలు ఇచ్చాడు. వారు బదులుగా రూ.25 లక్షల నల్ల కరెన్సీతో పాటు కొన్ని రసాయన పదార్థాలను ఓ పాలిథిన్ కవర్ లో పెట్టి ఇచ్చారు. వాటిని ఇంటికి తీసుకెళ్లి స్నేహితులతో కలిసి ప్రయత్నించగా అవి అసలు కరెన్సీగా మారలేదు. దీంతో మోసపోయానని గ్రహించి బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. విచారించిన ఎస్వోటీ పోలీసులు నిందితులైన విదేశీయులను అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో విచారిస్తున్నారు.

## ఎమ్మెల్సీల పిటిషన్ పై స్టే ఇచ్చేందుకు హై కోర్టు నిరాకరన

**మొదటి పేజీ తరువాయి**

పిటిషన్‌పై స్టే ఇచ్చేందుకు తెలంగాణ హై కోర్టు నిరాకరించింది. కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ పేర్లను ప్రతిపాదిస్తూ గవర్నర్ తమిళి సైకి ఫైల్ పంపించింది. ఈ ఫైల్‌ను పరిశీలించిన గవర్నర్ తమిళి సై కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఆ ఇద్దరి అభ్యర్థిత్వాలను రిజక్ట్ చేశారు. గవర్నర్ తమిళి సై తమ అభ్యర్థిత్వాలను తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ తమిళి సై తన పరిధికి మించి వ్యవహరించారని గవర్నర్ నిర్ణయంపై స్టే విధించాలని తెలంగాణ హై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కాగా, ఈ పిటిషన్‌పై ఇవాళ హైకోర్టులో విచారణ జరిగింది. గవర్నర్ నిర్ణయంపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ కేసు తదుపరి విచారణను హై కోర్టు ఫిబ్రవరి 8కి వాయిదా వేసింది. తమ అభ్యర్థిత్వాలను రిజెక్ట్ చేసిన గవర్నర్ నిర్ణయంపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించడంతో దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణలకు ఎదురు దెబ్బ తగిలింది.

## అర్జున అవార్డు గ్రహీతలను సన్మానించిన సీఎం రేవంత్

**మొదటి పేజీ తరువాయి**

తగినంత ప్రోత్సహం అందిస్తుందని అన్నారు. అర్హతలకు అనుగుణంగా ఆర్థిక సాయం, ఉద్యోగావకాశాలు కల్పించి క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఉన్నదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విజేతలందరూ తమ పతకాలను, అవార్డులను సగర్వంగా ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి చూపించారు. సీఎం అందించిన ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు. హుసాముద్దీన్ (బాక్సింగ్ మరియు కామన్వెల్త్ గేమ్స్ కాంస్య పతక విజేత), ఈషా సింగ్ (షూటింగ్ ఆసియా క్రీడలు 2023 బంగారు పతక విజేత), ఆసియా క్రీడలు 2023లో పాల్గొన్న నిఖత్ జరీన్ (బాక్సింగ్లో కాంస్య పతకం), కినాన్ చెనై డారియస్ (షూటింగ్లో బంగారు పతక విజేత), అగసర నందిని (అథ్లెటిక్స్లో కాంస్య పతక విజేత), ఎన్. సిక్కి రెడ్డి (బ్యాడ్మింటన్ పార్టిసిపెంట్) పి. గాయత్రి గోపీచంద్ (బ్యాడ్మింటన్ పార్టిసిపెంట్) పారా అథ్లెట్, పారా గేమ్స్లో గోల్డ్ మెడలిస్ట్ అయిన జీవన్జీ దీప్తి ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

## రాష్ట్రంలో పలువురు ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు, బదిలీలు

హైదరాబాద్, జనవరి 24 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో పలువురు ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు, బదిలీలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వెయిటింగ్ లిస్టులో ఉన్న అధికారులకు పోస్టింగ్ ఇచ్చినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో ప్రభుత్వం తెలియజేసింది. పశు సంవర్థకశాఖ సంయుక్త కార్యదర్శిగా అమోయ్‌కుమార్,ఎస్సీ అభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్. శ్రీధర్, టీఎస్ ఐఆర్‌డీ సీఈవోగా కాత్యాయని దేవి, గనుల శాఖ డైరెక్టర్‌గా సుశీల్ కుమార్, రోడ్లు భవనాల శాఖ సంయుక్త కార్యదర్శిగా హరీశ్, వైద్య ఆరోగ్య శాఖ సయుక్త కార్యదర్శిగా టి. వినయ్ కృష్ణా రెడ్డి లకు పోస్టింగ్ మరియు బదిలిలు లభించినట్లు సమాచారం.

## ధరణి సమస్యలకు తమని బాద్యుల్ని చేయద్దని కలెకర్ల విన్నపం

హైదరాబాద్, జనవరి 24 (తీన్మార్ న్యూస్): ధరణి పునర్నిర్మాణ కమిటీ సమావేశంలో భాగంగా పలు సమస్యలను జిల్లా కలెక్టర్లు కమిటీ దృష్టికి తీసుకువచ్చినట్టు తెలుస్తోంది. ధరణి విషయంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలకు తమను భాద్యులు చేయవద్దని కమిటీకి మొర పెట్టుకున్నారు. ధరణితో పాటు రెవెన్యూ వ్యవస్థలోని లోపాలకు తమను బాధ్యులను చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు పరిధిలోని అంశాలకు తమను బాధ్యులను చేయడం సరికాదంటున్న కలెక్టర్లు ధరణి కమిటీ దృష్టి తీసుకువచ్చారు. తెలంగాణ సెక్రటేరియట్‌లో ధరణి కమిటీ సమావేశం సుదీర్ఘంగా కొనసాగుతోంది. ధరణి వాస్తవ పరిస్థితులను కలెక్టర్లు కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. బుధవారం ధరణి కమిటీ సమావేశంలో రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్, ఖమ్మం , నిజామబాద్ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## సరికొత్త హంగులతో ముస్తాబైన గోల్కొండ కోట

తెలంగాణ బ్యూరో, జనవరి 24 (తీన్మార్ న్యూస్): అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకర్షించేలా కేంద్ర ప్రభుత్వం చారిత్రక ప్రదేశాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఇటీవలే నిధులు విడుదల చేసింది. ఈ క్రమంలోనే హైదరాబాద్ కి షాన్ గోల్కొండ కోట చరిత్రను కళ్లకు కట్టేలా సౌండ్, లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయించారు. అయితే, 30 ఏళ్ల క్రితమే కోటలో సౌండ్, లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసినా అవి మరుగున పడిపోయాయి. దీంతో కేంద్రం స్పందించి పలు అభివృద్ధి పనులకు ఆదేశాలు జారీ చేసింది. హై ఎండ్ లైటింగ్ సిస్టమ్‌తో పాటు సౌండ్ ఏర్పాటు చేశారు. వీకెండ్ గోల్కొండ కోటను వీక్షించేందుకు వచ్చే పర్యాటకులకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో గోల్కొండ చరిత్రను స్క్రీన్‌పై వేసి ప్రదర్శించనున్నారు. అయితే ఈ షో 30 నిమిషాల 2 సెకండ్ల పాటు కొనసాగనుంది.

## ప్రభుత్వ శాఖల్లో అవినీతిపై స్పందించిన సీవీ ఆనంద్

తెలంగాణ బ్యూరో, జనవరి 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఐపీఎస్ అధికారులు అనగానే సీవీ ఆనంద్ పేరు వెంటనే గుర్తుకు వస్తుంది. ఇటీవల కాలంలో నిత్యం సోషల్ మీడియాలో ప్రజలతో ఇంటరాక్ట్ అవుతున్న సీవీ ఆనంద్ తాజాగా చేసిన ట్వీట్ సంచలనంగా మారింది. ప్రభుత్వ శాఖల్లో అవినీతిపై ఆయన స్పందించిన తీరుపై నెటిజన్లతో పాటు ప్రభుత్వ వర్గాల్లోనూ హాట్ టాపిక్ అవుతున్నది. మొన్నటి వరకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా కొనసాగిన సీవీ ఆనంద్‌ను.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏసీబీ డీజీగా బదిలీ చేసింది. ఈ క్రమంలో ఇటీవల లంచం తీసుకుంటూ జడ్చర్ల ఎక్సైజ్ సీఐ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఇందుకు సంబంధించిన ఫొటోను ఓ నెటిజన్ ఏసీబీ రాకింగ్ అంటూ ట్విట్టర్‌లో సీవీ ఆనంద్‌ను ట్యాగ్ చేశారు. దీనికి స్పందించిన ఆయన ఎక్సైజ్ శాఖతో పాటు రెవెన్యూ, పోలీస్, రవాణాశాఖల్లో అత్యంత అవినీతి ఉందని రిప్లై ఇచ్చారు. దీంతో ఈ ట్వీట్ వైరల్‌గా మారింది. సిట్టింగ్ ఐపీఎస్‌గా ఉన్న ఆయన ప్రభుత్వ శాఖల్లో అవినీతి ఉందని అంగీకరించడం పట్ల ఇదేం పని అంటూ అధికార వర్గాల్లో మాత్రం చర్చించుకుంటున్నట్లు టాక్. ఇక సీవీ ఆనంద్ ట్వీట్ పై నెటిజన్లు రియాక్ట్ అవుతున్నారు. కొందరు ఈ శాఖలు మాత్రమే కాదని మిగతా శాఖల్లోనూ అవినీతి కంపుకొడుతోందని కామెంట్స్ చేస్తున్నారు. లంచం ఆరోపణలపై సస్పెండ్ అయిన ఓ అధికారి తిరిగి డిపార్ట్ మెంట్‌లో చేరారని ఓ నెటిజన్ చేసిన కామెంట్ కు రాజకీయ, ఇతర ఒత్తిళ్ల కారణంగా కొన్ని సార్లు ఇటువంటివి జరుగుతాయని బదులిచ్చారు. మరో నెటిజన్ కొండాపూర్ ఆర్టీఏ అవినీతితో నిండిపోయిందని దానిపై ఓ లుక్కేయాలని కోరారు. బ్రోకర్ల ద్వారా వస్తున్న వారికే లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్లు ఎక్కువగా జరుగుతున్నాయని కామెంట్ చేయగా అవును అని బదులు ఇచ్చారు. దీంతో సీవీ ఆనంద్ ట్వీట్స్ వైరల్‌గా మారాయి.

## వరంగల్లో మరో సైన్స్ సెంటర్ ఏర్పాటుకు ఉప ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

**మొదటి పేజీ తరువాయి**

రాష్ట్ర ప్రభుత్వాల సహాకారంతో అమలు చేస్తున్న పథకాల గురించి డిప్యూటి సీఎం భట్టి విక్రమార్కకు వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించినట్టుగా అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఆరోగ్య శ్రీ సాయాన్ని రూ.10 లక్షలకు పెంచామని గుర్తు చేశారు. రాష్ట్రంలోని పేద, సామన్య, మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వం ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందటానికి కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖకు బడ్జెట్లో అత్యధిక ప్రాధన్యత ఇస్తుందని చెప్పారు. అన్ని కార్పేరేట్ ఆసుపత్రుల్లో రాజీవ్ ఆరోగ్య శ్రీ అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. విస్తరిస్తున్న క్యాన్సర్ మహామ్మారిని అరికట్టడానికి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా మాట్లాడుతూ రాష్ట్రంలో వరంగల్లో ప్రస్తుతం ఒక్కటే సైన్స్ సెంటర్ ఉన్నదని మరో సైన్స్ సెంటర్ ఏర్పాటుకు వచ్చినటువంటి ప్రతిపాదనలను పరిశీలించాలని ఉప ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఆసుపత్రుల నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కోరగా డిప్యూటి సీఎం అంగీకరించారు. వైద్య ఆరోగ్య శాఖకు ప్రతి నెల బడ్జెట్ నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరి వాణి ప్రసాద్, హెల్త్ సెక్రటరీ క్రిస్టీనా, ఫైనాన్స్ జాయింట్ సెక్రటరి హరిత, డిప్యూటి సీఎం సెక్రటరి కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# పోక్సో చట్టం సాధించిందేమిటి?

మైనర్ బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టేందుకు కఠినమైన శిక్షల విస్తృత చట్టం కావాలని 2012 లో పోక్సో రూపకల్పన జరిగింది. ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ అనేది పోక్సో పూర్తి పేరు. 18 ఏళ్లలోపు వయసున్న ఆడ లేదా మగవారిపై మగ లేదా ఆడవారు లైంగిక వేధింపు, దాడులకు పాల్పడినప్పుడు ఈ చట్టం లింగ భేదం లేకుండా విచారించి శిక్షిస్తుంది. పిల్లలను నగ్న, బూతు చిత్రాల్లో వాడినా, వ్యభిచార గృహాలకు తరలించినా ఇది వర్తిస్తుంది. దీని కోసం దేశ వ్యాప్తంగా ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులున్నాయి. లైంగిక వేధింపులకు 3 నుండి 5 ఏళ్ల శిక్షపడొచ్చు. లైంగిక అత్యాచారానికి ఏడేళ్ల నుంచి జీవిత ఖైదు ఉంటుంది. బాధిత బాలిక లేదా బాలుడి వాంగ్మూలాన్ని పిల్లలకు అనుకూలమైన స్థలంలో రికార్డ్ చేస్తారు. ఆడ పిల్లల విషయంలో ఆడ పోలీసు సాధారణ దుస్తుల్లో వారి ఇంటికైనా వచ్చి మాటల్లో దింపి విషయాన్నీ రాబట్టుకుంటారు. వేధింపు విషయంలో చేతులెక్కడ వేశారు అనేది జాగ్రత్తగా పరిశీలించవలసిన విషయం. తల్లి సమక్షంలో ఆడ డాక్టర్ ద్వారా వైద్య పరీక్ష ఉంటుంది. విచారించే కోర్టు రూమ్ కూడా నిజమైన కోర్టులా కాకుండా పిల్లల ఆట వస్తువులతో, బొమ్మలతో అలంకరించి ఉంటుంది. బాధితుల ఆర్థిక అవసరాల నిమిత్తం తక్షణ పరిహారంగా కొంత సొమ్ము ప్రభుత్వం నుండి లభిస్తుంది. నిందితుడికి మూడేళ్లపై శిక్షపడే అవకాశముంటే బెయిల్ దొరకదు. ఈ చట్టంలో ఉన్న శిక్షను తగ్గించే అధికారం న్యాయమూర్తికి ఉండదు. కేసు తీవ్రతను బట్టి నేరస్థుడికి మరణశిక్ష కూడా వేసేలా ఈ చట్టం 2019లో సవరించబడింది. ఇంత పకడ్బందీగా రూపొందించిన చట్టం పదేళ్ల కాలం లో సాధించిందేమిటి అనే చర్చలో చాలా నివేదికలు వచ్చాయి. ప్రపంచ బ్యాంకు సహకారంతో ఢిల్లీకి చెందిన 'విధి' అనే న్యాయ విధానాల వేదిక 2023లో దేశంలోని 486 పోక్సో కోర్టుల పని తీరుపై ఒక రిపోర్టును విడుదల చేసింది. ఈ నివేదిక కోసం ఆ సంస్థ దేశంలోని సుమారు 4 లక్షల కేసుల్లో సగం కేసులను క్షుణ్ణంగా పరిశీలించింది. ప్రపంచంలోనూ అత్యధికంగా 44 కోట్ల బాలబాలికలున్న మన దేశంలో ఈ చట్టానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. అయితే ఈ రిపోర్టు ప్రకారం ప్రతి నలుగురు పోక్సో ముద్దాయిల్లో ఒకరికి శిక్షపడగా ముగ్గురు నిర్దోషులుగా విడుదల అవుతున్నారు. సాక్ష్యాల సేకరణ, వాటిని రుజువు చేయడంలో సమయాభావం వల్ల కేసులు నిలవడం లేదు. సకాలంలో రక్తం, ఇంద్రియం మరకలను ఫోరెన్సిక్ సిబ్బందికి అందజేయడం అతి ముఖ్యం. అయితే తమ పిల్లలపై జరిగిన లైంగిక అత్యాచారాన్ని పోలీసులకు చెప్పాలా వద్దా అనే పెద్దల సందిగ్ధతలోనే అసలు సాక్ష్యాలు కనుమరుగవుతున్నాయి. కొన్ని కేసుల్లో నిందితులుగా దగ్గరి బంధువులు, కుటుంబ సభ్యులే ఉండడం దీనికి మరో కారణం. నిందితుల్లో 96% మంది బాధితులకు తెలిసినవారే కావడం అత్యంత విషాదకరం. ఏడాదిలోగా విచారించి తీర్పు వెలువరించవలసిన చోట కేవలం 45% కేసులు మాత్రమే నియమిత కాలంలో పూర్తవుతున్నాయి. 12% కేసులకు మూడేళ్లపై కాలం పడుతోంది. ఇది పూర్తిగా ఆక్షేపణీయం. ఇప్పటికీ దేశంలోని అన్ని జిల్లాల్లో ఈ స్పెషల్ కోర్టులు ఆరంభించలేదు. ఉన్న ప్రతి చోట ప్రభుత్వ ప్లీడర్ నియామకాలు జరగలేదు. పోక్సో కేసుల నమోదులో ఢిల్లీ రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. ఉత్తరప్రదేశ్‌లో ఎక్కువ కేసులు పెండింగ్ ఉండగా, తమిళనాడులో 82% కేసులకు సత్వర తీర్పు అందుతోంది. ఇది లింగ భేదంతో సంబంధంలేని చట్టం. మైనర్ బాలుడిపై స్త్రీ లైంగిక వేధింపుకు పాల్పడినా అది పోక్సో చట్టరీత్యా నేరమే. అయితే ఈ చట్టం కింద నమోదవుతున్న వేయి కేసుల్లో కేవలం ఎనిమిదింటిలో మాత్రమే మగవాళ్ళు బాధితులు. అంటే నూటికి 92 కేసుల్లో మైనర్ బాలికలే బాధితులుగా ఉన్నారు. చాలా పోలీస్ స్టేషన్లలో మహిళా సిబ్బంది లేకపోవడం వల్ల బాధిత బాలిక వాంగ్మూలాన్ని రికార్డ్ చేయడం ఆలస్యమవుతోంది. వాంగ్మూలాన్ని మార్చే అవకాశం లేకుండా దృశ్య శ్రవణ మాధ్యమాల్లో దానిని నిలిపి ఉంచాలి. అయితే చాలా స్టేషన్లలో ఈ వసతి లేదు. పరీక్ష కోసం యోనిలోకి రెండు వేళ్ళు చొప్పించే పద్ధతిని సుప్రీం కోర్టు ఇటీవల నిషేధించినా ఫోరెన్సిక్ ల్యాబ్‌ల్లో ఆధునిక వ్యవస్థ లేనందున పాత పద్ధతినే పాటిస్తున్నారు. నిందితుడిని అరెస్టు చేశాక రెండు నెలల్లో ప్రాథమిక సమాచారం సేకరించి ఛార్జ్‌షీట్ ఫైల్ చేయాలి. అది ఆలస్యమై 90 రోజులు దాటితే నిందితుడికి బెయిల్ లభించే వీలుంది. పోక్సో చట్టంలో బాధిత బాలబాలికలపై వయసు విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పోక్సో చట్టంలో వయసు పరిధిని 18 నుండి 16 ఏళ్లకు తగ్గించాలని న్యాయ నిపుణులు కోరుతున్నారు. మన దేశంలో ఆడపిల్లల పెళ్ళికి 18 ఏళ్లను నిర్ణయించినందున అదే వయసును పోక్సోలో తీసుకున్నారు. అయితే మైనారిటీ తీరని ఆడ పిల్లలు తమ ఇష్టంతో పైవయసు మగాడితో లైంగిక సంపర్కం పొందితే ఆ నేరం మగాడిపై పడుతుంది. 18 ఏళ్లకు ఒక్క రోజు తక్కువున్నా ఆ పిల్ల అంగీకారం చట్టపరంగా చెల్లదు. ఆమె ఇష్టంగా పురుషుడితో రతిలో పాల్గొన్నా ఆ పురుషుడు ఆ క్షణమే పోక్సో బాధితుడైపోతాడు. మైనర్ బాలికలు లైంగిక సంబంధం కొనసాగిస్తూ ఒక్కోసారి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని, సాక్ష్యాలతో పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బెదిరిస్తున్న సంఘటనలు కూడా ఉన్నాయి. ఈ సందర్భాలు తెలిసి కూడా కోర్టులు పోక్సో కింద శిక్ష వేయక తప్పడం లేదని బొంబాయి కోర్టు అభిప్రాయపడింది. పోక్సో చట్టంలో వయసు పరిధి విషయంలో పార్లమెంట్ పునరాలోచించాలని సుప్రీం ప్రధాన న్యాయమూర్తి కూడా ఓ ప్రసంగంలో పేర్కొన్నారు. 16 ఏళ్ళ పై వయసు పిల్లలు ప్రేమలో పడి లైంగికంగా ఒక్కటవుతున్నారని, వారిపై తెలిసి పోక్సో చట్టం అమలు చేయడం న్యాయబద్ధం కాదని కర్నాటక కోర్టు ధార్వాడ్ బెంచ్ అభిప్రాయపడింది. జర్మనీ, ఇటలీ, హాలెండ్ దేశాల్లో ఈ వయసు 14 ఏళ్లే ఉంది. ఇంగ్లాండ్, బంగ్లాదేశ్, శ్రీలంకల్లో 16, జపాన్‌లో 13 ఏళ్లను పోక్సో లాంటి చట్టాల్లో పరిగణనలోకి తీసుకుంటున్నాయి. అయితే సెప్టెంబర్ 2023లో 22వ లా కమిషన్ ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ, వయసు తగ్గిస్తే చట్టం పలుచబడిపోతుందని అభిప్రాయపడింది. ఏది ఎలా ఉన్నా మైనర్ పిల్లలపై లైంగిక నేరం తీవ్రమైనది, సున్నితమైనది కూడా. ఈ సందర్భంగా పోక్సో చట్ట సవరణ, సత్వర విచారణ, నిష్పాక్షిక న్యాయం చర్చనీయ అంశాలు.

## జన నాయక్ కర్పూర ఠాగూర్

# భారతరత్న ఇవ్వటం సంతోషకరం


Karpoori Thakur
24 Jan 1924-17 Feb 1988



నేరేడుచర్ల, జనవరి 24(తీన్మార్ న్యూస్): బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వతంత్ర సమరయోధు రెండుసార్లు బీహార్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఒకసారి ఉపముఖ్యమంత్రిగా బీహార్లో సమస్తిపూర్ జిల్లా కప్పూరి గ్రామంలో గోకుల్ ఠాగూర్ రామ్ దులారే దేవి లకు 1924 జనవరి 24 జన్మించిన నాయి బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి ఆయన విద్యార్థి దశ నుండి ఆల్ ఇండియన్ స్టూడెంట్ ఫెడరేషన్ లో చేరి క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని భారతదేశం స్వతంత్ర సంగ్రామంలో పాల్గొని 36 నెలలు జైలు శిక్ష గడిపిన వ్యక్తిగా 1978 సంవత్సరంలో ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులపై విద్యా వైద్యం మద్యపాన నిషేధం పై ఒక టీచర్ గా విద్యార్థులని జాతీయ భావాలకు అనుగుణంగా బీహార్ రాష్ట్రంలో సమూల సంస్కరణలకు అమలకు శ్రీకారం చుట్టిన మనోహర్ లోయ సామ్యవాది సిద్ధాంతాలను బిఆర్ అంబేద్కర్, గాంధీ జి, జ్యోతిరావు పూలే, ఆశయాలకు అనుగుణంగా సోషలిస్టు నేతగా దేశవ్యాప్తంగా ఓబిసి ఎంబీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కొరకు కృషి చేసిన జననాయక కర్పూర ఠాగూర్100 జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం భారతరత్నగా అవార్డు ఇవ్వటం సంతోషకరం కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పెబ్బేరులో ఘనంగా కర్పూరి ఠాకూర్ జయంతి



పెబ్బేరు, జనవరి 24(తీన్మార్ న్యూస్): నాయి బ్రాహ్మణ సేవా సంఘం పెబ్బేరు మండల కమిటి ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు, భారతరత్న, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్ శత జయంతి ఉత్సవాలను బుధవారం సుభాష్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఎస్పి రాష్ట్ర నాయకులు గణపురం కృష్ణ, పాల్గొని కర్పూరి ఠాకూర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సదుర్ల శంకర్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు బీహార్ మాజీ ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాలకు వెనుకబడిన తరగతులకు చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్న బిరుదు ఇవ్వడం చాలా సంతోషమని నాయి బ్రాహ్మణ ఆణిముత్యమైనటువంటి కర్పూర్ ఠాకూర్ కి భారతరత్న అవార్డు ఇచ్చినందుకు భారత ప్రభుత్వానికి, నరేంద్ర మోడీకి కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షులు సదుర్ల శంకర్, నారాయణదాసు బాలకృష్ణ, శాగాపూర్ పరమేష్, సదుర్ల శాంతన్న, నారాయణదాసు పరుశురాం, నారాయణదాసు ఎల్లస్వామి, పులి రాజు, తిరుపతయ్య, పరమేష్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్ నెస్ లేని జెంటివిల్ తో

# భక్తుల ప్రాణాలకు ఎవరు బాధ్యులు..?

- ఉర్సు వచ్చే భక్తులకు జెంటివిల్ తో ప్రాణాలకు ముప్పు
- ఫిట్నెస్ లేని జెంటివిల్ కు పర్మిషన్ ఇచ్చిన అధికారి ఎవరు...?
- ఫిట్నెస్ సర్టిఫికెట్స్ అడిగితే నాకు ఫోన్ చెయ్ అంటున్న అధికారి ఎవరు...?
- భక్తుల ప్రాణాలకు ఆ అధికారి బాధ్యుడా...?
- జెంటివిల్ దందా షాడో అధికారి ఎవరు...?
- ఆ అధికారికి భారీ ఎత్తున ముట్టిన ముడుపులు అని దర్గా భక్తుల ఆరోపణలు...
- మాకు ఏం తెలియదు అంటున్నా స్థానిక అధికారులు..
- తుపుపట్టిన జెంటివిల్ తో పొంచి ఉన్న ప్రమాదం..
- ట్రయిల్ రన్ లోనే బేరింగ్ ఉడిపడిన జెంటివిల్...





పాలకవీడు, జనవరి 24(తీన్మార్ న్యూస్): ఉర్సు సందర్భంగా జానపహాడ్ దర్గా లో ప్రయివేట్ వ్యక్తులు ఏర్పాటు చేసిన జాయింట్ వీల్ భక్తుల పాలిట యామపాషంగా మారనుంది తుప్పు పట్టిన కడ్డీలు రేకులతో, ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియని పరిస్థితి దాపూరించింది. కండిషన్ చెక్ చేసి అనుమతులు ఇవ్వాల్సిన అధికారులు కనీసం అటువైపు కూడా చూడకపోవడం పలు అనుమానాలకు తవిస్తోంది. కానీ నిర్వాహకులు అవన్నీ మాకు అవసరం లేవన్నట్టు వ్యవహరించడం కోసమేరుపు. నిర్వాహకులకు స్థానిక నాయకుల అండదండలు గట్టిగానే ఉన్నాయనీ అందుకే నిర్వాహకులు కాండిషన్ లేకుండా కూడా దైర్యంగా నిర్వహిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. కానీ నిర్వాహకులకు ఎటువంటి సమస్యలు లేకుండ నిర్వహినుంచ్చుకునేలా షాడో వ్యక్తి పూర్తి భరోసా ఇటున్నాడానేది స్థానికులు గట్టిగానే చర్చించుకుంటున్నారు. ఇకనైనా ఉన్నతధికారులు స్పందించి ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తులు జాయింట్ వీల్ వల్ల ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు

**భక్తుల ప్రాణాలకు ఎవరు భాద్యులు..?**

ఉర్సుకు వచ్చే భక్తులు జెంటివిల్ ఎక్కి అనుకోని ప్రమాదం ఏమైనా జరిగితే ఎవరు భాద్యులు భారీగా జెంటివిల్ నిర్వకుడు దగ్గర ముడుపులు తీసుకొని నీకు నేను ఉన్న ఎవరు అడిగిన నాకు చెప్పు అని హామీ ఇచ్చిన ముడుపులు తీసుకునట్టు ఆరోపణలు గట్టిగానే వినపడుతున్నాయి.



# జైన దేవాలయాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

**- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

ఆలేరు, జనవరి 24(తీన్మార్ న్యూస్): కొలనుపాక జైనదేవాలయాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటో గ్రాఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొలనుపాకలో 15కోట్లతో సెంట్రల్ లైటింగ్ బ్రిడ్జి నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వంద రోజులలో అభయ హస్తం గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ గంధమల్ల అశోక్, ఎంపిటిసిలు సొంటెం కవిత, ఆరె ప్రశాంత్ గౌడ్, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి, నాయకులు గాదె సోమిరెడ్డి, చిరబోయిన జగతయ్య తదితరులు ఉన్నారు.



# నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలి




ఆలేరు, జనవరి 24(తీన్మార్ న్యూస్): నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి దీప్తి అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని కొలనుపాకలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసి ఎరువుల స్టాక్, రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని ఆగ్రోస్ నిర్వాహకులు సిద్ధిరాములుకు సూచించారు.

## విద్యార్థి అదృశ్యం...

# ఆచూకీ కోసం గాలింపు



జవహర్ నగర్, జనవరి 24 (తీన్మార్ న్యూస్): ఇంటి నుంచి బయటకు వెళ్లిన బాలిక అదృశ్యమైన ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం జీవనోపాధి నిమిత్తం జవహర్ నగర్ కు వలస వచ్చి స్థానికంగా కూలీ పనులు చేస్తూ జీవనోపాధిని సాగిస్తున్నాడు వేణుగోపాల్ ఆయన భార్య మరియు ముగ్గురు ఆడబిడ్డలతో కలిసి నివాసం ఉంటున్నాడు. పెద్ద కుమార్తె రుద్ర మను శ్రీ (15) 9వ తరగతి చదువుతుంది. మంగళవారం రాత్రి భోజనం చేసి కుటుంబ సభ్యులు అందరూ పడుకున్న తర్వాత ఈనెల 24వ తేదీన ఉదయం కుటుంబ సభ్యులు నిద్రలేచేసరికి మనుశ్రీ కనిపించడం లేదని కుటుంబం మొత్తం మన శ్రీ ఆచూకీ కోసం చుట్టుప్రక్కల బంధువు ఇళ్లలో సోదాలు జరిపిన ఇలాంటి సమాచారం లభించలేదు. కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# వచ్చే నెలలో ఎన్నికల నోటిఫికేషన్



**- హామీల అమలులో కాంగ్రెస్‌కు రోడ్ మ్యాప్ లేదు : కిషన్‌రెడ్డి**

హైదరాబాద్ అక్షరం(న్యూస్) జనవరి 24: ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఇచ్చి హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వానికి దశ దిశ లేదని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి విమర్శించారు. ప్రజాపాలన పేరుతో తీసుకున్న దరఖాస్తులకు ఇప్పటివరకు ఎలాంటి అతిగతిలేదని మండిపడ్డారు. దేశంలో వచ్చే నెలలో పార్లమెంట్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని, ఏప్రిల్ తొలి వారంలో తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగే అవకాశముందని తెలిపారు.

గతంలో కూడా అదే సమయంలో ఎన్నికలు జరిగాయని, మూడోసారి మోడీ అధికారంలోకి రా వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మోడీ హయాంలో ఒక్క రూపాయి అవినీతి లేకుండా సుస్థిర పాలన సాగుతోందని తెలిపారు. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో గత ప్రభుత్వం ఇబ్బంది పడిందని, ఇచ్చిన హామీలు నెరవేర్చక చతికిల పడ్డదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ రకంగా హామీలు అమలు చేస్తుందనేది చెప్పడం లేదన్నారు. భారతీయ సంస్కృతికి, ఆత్మగౌరవానికి ప్రతీక అయోధ్య రామమందిరమని, సోమవారం అయోధ్య రామమందిరంలో ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రతి హిందువు పండగ చేసుకుంటున్నారని తెలిపారు.

# మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం

**– పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

రామన్నపేట, జనవరి 24(తీన్మార్ న్యూస్): పట్టణ కేంద్రంలో నిఖిల్ స్వామి ఇంటి వద్ద శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై ఆ భగవంతుని దీవెనలు రామన్నపేట పట్టణ ప్రజలపై ఉండాలని అందరికీ మంచి జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, ఎంపీటీసీలు గొరిగే నరసింహ,





వేమవరం సుధీర్ బాబు, ఎండి అమీర్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పోతరాజు సాయి, జడ సంతోష్, నాయకులు నీళ్ల దయాకర్, బందెల రాములు, బద్దుల రమేష్, బత్తుల వెంకన్న, సాల్వేరు అశోక్, బొడ్డు అల్లయ్య, ఎండి ఇనాయత్, మిర్యాల మల్లేశం, లవణం రాము, రామిని లక్ష్మణ్, ఎండి ముషాబ, నోముల శంకర్, బాలగోని గణేష్, పులిగిల్ల వీరస్వామి, జాల అమరేందర్, మెడబోయిన మహేష్, పనస మహేష్, మాంద్ర ఉపేందర్, బీరం రాంరెడ్డి, రెండాల వెంకన్న, నక్క రాంనర్సయ్య, సుగ్రీవులు, లక్ష్మీనారాయణ,శివ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనే ఎల్ఐసి ధ్యేయం

**– సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్**

భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 24(తీన్మార్ న్యూస్): భారతదేశంలో పేదరిక నిర్మూలనకు ఎల్ఐసి ఎంతో కృషి చేస్తుందని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. బుధవారం స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో జరిగిన 75 సంవత్సరాల గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి75 సంవత్సరాలు, మరియు 75వ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో 30 కోట్లమంది జనాభాలో పదికోట్లమంది పేదలుండేవారని, నేడు 140 కోట్ల జనాభాలో 80 కోట్లమంది జనాభా పేదరికంలో ఉన్నారని ఆయన అన్నారు. దేశంలోని పేదరిక నిర్మూలనకు ఎల్ఐసి చేస్తున్న కృషి గొప్పదని ఆయన అన్నారు.





ఆపదలో ఉన్న కుటుంబాలకు, ఎల్ఐసి బాసటగా నిలిచి వారి పిల్లలను ఆదుకుంటుందని ఆయన అన్నారు. నేర్చుకున్న ప్రతి అక్షరం ఏదో ఒక చోట ఉపయోగ పడుతుందని, అలాగే దాచుకున్న ప్రతి రూపాయి మన కుటుంబాన్ని ఆదుకుంటుందని ఆయన అన్నారు. భారతదేశంలో ఎల్ఐసి ఉద్యోగులు, ఏజెంట్లు మరియు సిబ్బంది ఒక ఉమ్మడి కుటుంబం లాగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు. రాజకీయ నాయకుల ప్రకటనలతో ఎల్ఐసి పాలసీదారులు అయోమయంలో పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎల్ఐసి భువనగిరి బ్రాంచి మేనేజర్ బి. సత్తయ్య, ఆల్ ఇండియా ఎల్ఐసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బి.కృష్ణయ్య, కార్యదర్శి వెంకటేశం, లియాఫీ జిల్లా నాయకులు అబ్బగాని వెంకటేష్, గద్దె నర్సింహ, ఎల్ఐసి ఉద్యోగులు, ఏజెంట్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికలు విద్యా వైద్యం ఉపాధి క్రీడలు

## అన్ని రంగాల్లో ప్రగతి సాధించాలి

**– అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్ చందన పిలుపు**

**– బాలిక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ బాలికల హైస్కూల్లో న్యాయ విజ్ఞాన సదస్సు**

భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 24(తీన్మార్ న్యూస్): బాలికలు విద్యా ఉపాధివైద్యం క్రీడలు అన్ని రంగాల్లో ప్రగతి సాధించాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ చందన పిలుపునిచ్చారు. బాలిక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ బాలిక ల హైస్కూల్లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బాలికలకు మహిళలకు బాల్యవివాహ వ్యతిరేక చట్టాలు, గర్భ నిర్ధారణ వ్యతిరేక చట్టాల, ర్యాగింగ్ పట్ల ప్రేమ వివాహాల పట్ల అప్రమత్తంగా ఉండి తమ లక్ష్యం ఉన్నత చదువుల ఉన్నతమైన ఉద్యోగాల సాధనకై తమ యొక్క దృష్టి మళ్లించాలని అన్నారు. బాలికలు మహిళల అభివృద్ధి దేశ అభివృద్ధి అని వారు అన్నారు బాలికలపై జరుగుతున్న దాడులను ప్రేమ వివాహాలు వ్యతిరేకించాలని వాటి పట్ల అవగాహన కలిగి ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు మామిడి వెంకటరెడ్డి న్యాయవాది అధ్యక్షత వహించగా ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి,





దంతూరి సత్తయ్య, బాలగోని సాయి, కోర్ట్ కానిస్టేబులు చారి, కోర్టు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# ఆరెకటికెల కార్పోరేషన్ కు రూ.500 కోట్లు ఏర్పాటు చేయాలి

సుల్తాన్ బజార్ : తెలంగాణాలో జనాభా ప్రతిపాదికన ఆరెకటిక కులానికి రూ.500 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆరెకటిక అభివృద్ధి సంఘం అధ్యక్షులు జి అశోక్ కుమార్ అన్నారు. కోఠి హనుమాన్ టెక్డి లోని బీసీ సాధికారత భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో జనాభా పది లక్షలకు పైమాటే ఉన్నారన్నారు. తెలంగాణ కోసం మా అరెకటిక బిడ్డ సునీల్ కుమార్ ఆత్మబలిదానమిచ్చాడన్నాడు. మా మటన్ వృత్తిపై 9 మేకల మండీలపై ప్రతియేటా ప్రభుత్వానికి కోట్లాది రూ.ల ఆదాయం వస్తుంది అన్నారు. యాభైకి పైగా ఉన్న అంగళ్ళపై కోట్లాది ఆదాయం వస్తుంది అన్నారు. ప్రభుత్వ ఖజానాకు ప్రత్యక్షంగా పరోక్షంగా మా కులవృత్తి ఆర్థిక వనరులుగా ఉపయోగపడుతుంది అనిచెప్పారు. 75 ఏళ్లలో మా కులానికి ప్రత్యేక కార్పోరేషన్ ఏ ప్రభుత్వం ఇవ్వలేదు అన్నారు.ప్రభుత్వం వైన్స్ టెండర్లలో 30 శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి అన్నారు. ప్రభుత్వం మా మటన్ షాపులకు ఉచిత కరెంట్ ఇవ్వాలి అన్నారు. ప్రభుత్వం మా ఆరెకటిక మహిళలకు రూ.3 లక్షల బ్యాంకు రుణం 90శాతం సబ్సిడీతో మటన్ క్యాంటిన్లు, చౌక్నాబోటి కర్రీపాయింట్లు వెంటనే ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మాకు 90శాతం సబ్సిడీతో గొర్ల పంపిణీచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.




ఈ సందర్భంగా ఇటీవల ఎమ్మెల్యే పోటీ చేసిన అశోక్ కుమార్ ను రాష్ట్ర కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎం నాగ శేషు, పి రమేష్ కే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కే నందీశ్వర్, డీకే రామ్, రాష్ట్ర సభ్యులు నరేందర్, కేడి దినేష్ పెద్ద ఎత్తున నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల వైపు 70% జనాభా.. పెరుగుతున్న వినియోగం.. ఎన్ఐఎన్ అధ్యయనంలో వెల్లడి

**భారత్‌లోనే 80% పంట దిగుబడులు**

హైదరాబాద్ జనవరి 24: అన్నం తింటే రక్తంలో చక్కెర.. గోధుమలతో చేసిన రొట్టెల్లో కార్బోహైడ్రేట్స్ ఎక్కువ..

ఇలా ఆహార పదార్థాల్లో పోషకాలపై జరుగుతున్న అధ్యయనాలు భోజనపు అలవాట్లను మారుస్తుండగా.. అందుకు అనుగుణంగా పంటల సాగులో కూడా మార్పులు వచ్చి సంప్రదాయక ఆహార పంటలకు మళ్లీ డిమాండ్ పెరగనుందని పోషకాహార నిపుణులు అంచనా వేస్తున్నారు.

దీంతో సాధారణ ఆహార పంటలుగా ఉన్న వరి, గోధుమల కంటే అధికంగా రానున్నకాలంలో చిరుధాన్యాలు ప్రధాన ఆహారంగా మారే అవకాశం ఉందని భావిస్తున్నారు. చిరుధాన్యాల్లో ఉండే పోషక విలువలతో 70 శాతం జనాభాకు అవే ప్రధాన ఆహార వనరుగా మారుతుందని జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) అధ్యయనంలో తేలింది.

**మిల్లెట్ల వైపు 70శాతం మంది**

భారతీయ ఆహార మూలాల్లో మిల్లెట్లు (చిరుధాన్యాలు)కు అత్యంత ప్రాధాన్యం ఉంది. కర్బన ఉద్గారాలను తగ్గించడంతోపాటు, మారుతున్న వాతావరణ పరిస్థితులను తట్టుకొని అధిక దిగుబడినిస్తున్నాయి. వీటి సాగుకు తక్కువ కృత్రిమ ఎరువులు వాడుతుండగా.. నిర్వహణ భారం లేకపోగా.. పుష్కలమైన పోషక విలువలను కలిగి ఉన్నాయి. దీంతో గడిచిన మూడేండ్లుగా వాటి వినియోగం క్రమంగా పెరుగుతున్నది. భవిష్యత్తుల్లో 70 శాతం మంది తమ ప్రధాన ఆహారంగా మిల్లెట్లను తీసుకునే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం కార్బోహైడ్రేట్లు, అధిక చక్కెరనిచ్చే ఆహార పదార్థాలే ఎక్కువగా ఉ



ండగా క్రమంగా సూక్ష్మపోషకాలు, తక్కువ పిండి పదార్థాలు, అధిక పీచు ఉండే మిల్లెట్ల వైపు జనాలు మొగ్గుచూపుతున్నారని ఎన్ఐఎన్ అధ్యయనంలో వెల్లడైంది.

**80 శాతం ఇండియాలోనే**

ఐక్యరాజ్య సమితి 2023ను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడంతో మిల్లెట్ల వినియోగంతోపాటు విస్తృతమైన పరిశోధనలకు ఆస్కారం ఏర్పడింది. పెరుగుతున్న జనాభాకు అనుగుణం గా ఆహారభద్రతను సంరక్షించేలా పంటలలో మిల్లెట్లు చేరుతున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే దశాబ్ద కాలంలో మిల్లెట్ పంటల సాగును పెంచడమే లక్ష్యంగా వ్యవసాయ పరిశోధన సంస్థలతోపాటు, భారత ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇప్పటివరకు ఆసియా దేశాల్లో సాగవుతున్న మిల్లెట్లలో 80 శాతం పంట ఇండియా నుంచే ఉత్పత్తి అవుతుండగా ప్రపంచ దేశాలకు మిల్లెట్లను అందించే స్థాయికి భారత్ ఎదుగుతుందని నిపుణులు భావిస్తున్నారు.

# ట్యూరిటో.. విద్యార్థులకు బురిడీ!

**అనుమతి లేకున్నా కాలేజీ ప్రారంభం**

**విద్యార్థులు చేరాక క్లాసెస్‌గా మార్పు**

**రశీదులో ఒకటి.. బోనఫైడ్‌లో మరోటి**

**మరికొందరికి ట్యూరిటో ప్రైవేటు లిమిటెడ్ పేరిట రశీదులు**

**ఇద్దరితోనే తరగతుల నిర్వహణ**

**కాలేజీ యాజమాన్యంతో తల్లిదండ్రుల వాగ్వాదం**

**ఇది కామనేనన్న ప్రిన్సిపాల్**

**వివరాలు సేకరించిన రంగారెడ్డి ఆర్ఐఈవో**

**విచారణ చేస్తానని వెల్లడి**

జనవరి 24 వనస్థలిపురం: ట్యూరిటో జూనియర్ కళాశాల అంటూ బోర్డు పెట్టారు.. జేఈఈ, నీట్ క్లాసులు కూడా చెబుతామంటూ గొప్పలు పలికారు.. గత విద్యా సంవత్సరం పదుల సంఖ్యలో విద్యార్థులు చేరారు. కొన్ని నెలలు గడిచాయో, లేదో బోర్డు తిప్పేశారు. ట్యూరిటో జూనియర్ కళాశాల కాస్తా ట్యూరిటో క్లాసెస్‌గా మారింది. ఇదేంటని తల్లిదండ్రులు మంగళవారం మూకుమ్మడిగా వెళ్లి ప్రిన్సిపాల్‌ను ప్రశ్నిస్తే.. 'ఇదంతా కామనే' అంటూ ఆయన చెప్పిన సమాధానం విని విస్తుపోయారు. వనస్థలిపురం ప్రశాంత్‌నగర్‌లో నిరుడు ట్యూరిటో జూనియర్ కళాశాల పేరిట ఒక భవనంలో కళాశాలను ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల ఉన్న వారు తమకు కళాశాల దగ్గర అవుతుందనే భావనతో అందులో చేరారు. అనుమానం వచ్చి కొందరు అనుమతి గురించి ప్రశ్నిస్తే త్వరలోనే వస్తుందంటూ యాజమాన్యం నమ్మబలికింది. కొంతకాలం తర్వాత కళాశాల బోర్డును క్లాసెస్‌గా మార్చారు. ఫీజు చెల్లించిన వారికి వెస్ట్ మారేడుపల్లిలోని ఎక్సెల్ కళాశాల పేరిట రశీదులు ఇచ్చారు. మరికొందరికి ట్యూరిటో ఇండి ప్రైవేట్ లిమిటెడ్ పేరిట రశీదులు ఇచ్చారు. దీని చిరునామా జూబ్లీహిల్స్




రోడ్ నంబర్ 44, ప్లాట్ నంబరు 773గా ఉంది. మొదటి సంవత్సరానికి సంబంధించి విద్యార్థులకు హాల్‌టికెట్లు బాలాపూర్ మండలం మల్లాపూర్‌లోని యవతరంగ్ జూనియర్ కళాశాల పేరిట వచ్చాయి. వాటిని చూసి కొందరు తల్లిదండ్రులు ప్రిన్సిపాల్‌ను అడగ్గా వారికి ఏదో ఒక సమాధానం చెప్పి నెట్టుకొచ్చారు.

**ఇద్దరితోనే తరగతుల నిర్వహణ**

కళాశాల పరిస్థితి ఇలా ఉన్నప్పటికీ రెండో సంవత్సరం అంటే 2023-24 విద్యా సంవత్సరానికి కూడా పదుల సంఖ్యలో అడ్మిషన్లు తీసుకున్నారు. ప్రస్తుతం కాలేజీలో 140 మంది వరకు విద్యార్థులు ఉన్నట్టు తెలిసింది. ఇద్దరు లెక్చరర్లతోనే మధ్యాహ్నం 12 వరకు మాత్రమే తరగతులు నిర్వహిస్తున్నారు. ఇటీవల లాంగ్వేజెస్‌కు సంబంధించి ప్రత్యేకంగా లెక్చరర్లను పిలిపించి మూడు రోజుల్లోనే మొత్తం సిలబస్ పూర్తి చేసినట్టు విద్యార్థులు తెలిపారు. ఒకవైపు పరీక్షలు సమీపిస్తుండటం, సిలబస్ పూర్తికాకపోవడంతో పాటు ల్యాబ్‌కూడా లేకపోవడంతో ప్రాక్టికల్స్ పరిస్థితి ఏంటని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ తతంగంపై 'నమస్తే తెలంగాణ' ప్రిన్సిపాల్ స్వామిని వివరణ కోరగా, లోకంలో జరుగుతున్నదే తామూ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఈ విషయంపై రంగారెడ్డి ఆర్ఐఈఓ వెంకయ్య నాయక్‌ను 'నమస్తే తెలంగాణ' సంప్రదించగా ఇప్పటివరకు తమ దృష్టికి ఈ విషయం రాలేదని వివరాలు తీసుకున్నారు. దీనిపై విచారణ చేస్తానని స్పష్టం చేశారు.

# దళిత ప్రజాప్రతినిధిపై అవిశ్వాసం వద్దు

**సూర్యాపేట పట్టణంలో దళిత సంఘాల నిరసన**

బొడ్రాయిబజార్, జనవరి 24: సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణపై పెట్టిన అవిశ్వాసాన్ని ఉపసంహరించుకోవాలని దళిత సంఘాల నాయకులు, ప్రజలు డిమాండ్ చేశారు. మాల మహానాడు, ఎమ్మార్పీఎస్, టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సూర్యాపేట పట్టణంలోని రైతుబజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 9వ వార్డు ప్రజలు రాస్తారోకో నిర్వహించారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు హసేన్, టీఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ నాయకుడు చిన్న శ్రీరాములు ఉన్నారు.



# 23 తారీఖొచ్చినా జీతాలు పడలే!

**ఉద్యోగులకు ఫస్ట్‌కే జీతం ఉత్తమాటే**

**సెర్ప్, ఉపాధి హామీ సిబ్బందికి అందని జీతాలు**

**34 వేల మంది వేతనజీవుల ఎదురుచూపులు**

హైదరాబాద్, జనవరి 24: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇందిరమ్మ రాజ్యంలోఉద్యోగులకు ఫస్ట్ తారీఖునాడే జీతాలు ఇస్తామంటూ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు చెప్పుకుంటూ వచ్చారు. ఫస్ట్ నాడు దేవుడెరుగు కనీసం 23వ తేదీ నాటికి కూడా వేతనాలు అందక ఉద్యోగులు అల్లాడుతున్నారు. గ్రామీణాభివృద్ధి శాఖలోని గ్రామీణ ఉపాధి హామీ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) అధికారులు, ఉద్యోగులు, వీవోఏలకు ఇంకా వేతనాలు అందలేదు. ఈ రెండు సంస్థల్లో 34 వేల మంది ఉద్యోగులు వేతనాల కోసం ఎదురు చూస్తున్నారు. డిసెంబర్‌కు సంబంధించి జనవరి 1న వేతనాలు చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వ



ఉద్యోగులందరికీ మొదటి వారంలోనే వేతనాలు అందించామంటూ ప్రకటించుకొన్న ప్రభుత్వం ఆయా శాఖల్లో పనిచేస్తున్న వేలాది మంది అధికారులు, ఉద్యోగులకు వేతనాలు వెయ్యలేదు. సంక్రాంతి పండుగకైనా వేతనాలు వస్తాయేమోనని ఎదురుచూసిన వారికి నిరాశే మిగిలింది. సంక్రాంతి అయిపోయినా కూడా ఇంత వరకు జీతం జమకాలేదు. గ్రామీణ ఉపాధి హామీలో 12 వేల మంది, సెర్ప్‌లో 17 వేల మంది వీవోఏలు, సెర్ప్‌లో దాదాపుగా 5 వేల మందికి నేటికి వేతనాలు అందలేదు.

ఆయా విభాగాల్లో పనిచేసే అధికారులు సైతం ఇదే ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కుటుంబ అవసరాల కోసం తీసుకున్న రుణాలకు ఈఎంఐలు చెల్లించాల్సి ఉన్నదని, వేతనాలు ఆలస్యం కావడంతో సిబిల్ స్కోర్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిగో.. అదిగో.. వేతనాలు వస్తున్నాయంటూ కబుర్లు చెప్తున్నారే తప్ప అందించడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడి 45 రోజులైనా తమ బాధలు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

# యూరియా పరేషాన్..

## గంటల తరబడి క్యూలో నిరీక్షిస్తున్న రైతులు



మల్యాల, జనవరి 24: రైతులకు యూరియా కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. ఉమ్మడి రాష్ట్రంలో అనుభవించిన కష్టాలు.. స్వరాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు హయాంలో పునరావృతం అవుతున్నాయి. జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని నూకపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద మంగళవారం యూరియా కోసం రైతన్నలు బారులుతీరిన దృశ్యమే ఇందుకు నిదర్శనం. యూరియా బస్తాల కోసం కార్యాలయం ఎదుట రైతులు గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొన్నది. మల్యాల మండల వ్యాప్తంగా వరద కాలువకు ఇటీవల ఎస్సారెస్పీ నుంచి నీళ్లు వదలడంతో వరి ఎక్కువగా సాగు చేశారు.
మొదటి దశలో యూరియా చల్లుకునేందుకు రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రోస్ కేంద్రాలు, ప్రైవేట్ డీలర్లను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలోనే నూకపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఎదుట యూరియా కోసం సుమారు 200 మంది రైతులు నిరీక్షించారు. అధికారులు ఈ సంఘానికి 450 బస్తాలు పంపించగా.. ప్రతీ రైతుకు 2 బస్తాల చొప్పున పంపిణీ చేశారు. మరికొందరు రైతులు తమ అవసరం మేరకు యూరియా బస్తాలు అందకపోవడంతో వెనుదిరిగారు.
జిల్లా స్థాయి గోదాముల్లో సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ డిమాండ్‌కు తగ్గ సైప్లె లేక ప్రైవేట్ డీలర్లను ఆశ్రయిస్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ డీలర్లు.. జింక్ బస్తా లేదా ఘంట గోలీలు కొంటేనే యూరియా ఇస్తామని షరతులు పెడుతున్నారు. యూరియా కొరత ఉన్న విషయమై 'నమస్తే తెలంగాణ' జగిత్యాల జిల్లా ఉన్నతాధికారులను సంప్రదించగా వెంటనే జిల్లా వ్యవసాయాధికారి, మార్క్‌ఫెడ్ డీఎం, డీసీవో, జిల్లా సహకార అధికారి, తహసీల్దార్ నూకపల్లి వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. సహకార సంఘం పరిధిలో యూరియా కొరత లేకుండా తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# చందన చెరువు శిఖంలో కబ్జాల తొలగింపు

### నిర్మాణాలను కూల్చివేసిన రెవెన్యూ సిబ్బంది
### చెరువు శిఖంలో సూచిక బోర్డులు ఏర్పాటు
### నర్సరీలు, మరికొన్ని ఆక్రమణల తొలగింపునకు సమయమిచ్చాం: తాసిల్దార్ మాధవీరెడ్డి




బడంగ్‌పేట, జనవరి 24: రంగారెడ్డి జిల్లా కందుకూరు డివిజన్ జల్‌పల్లి పరిధిలోని చందన చెరువు కబ్జాపై 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'చందన చెరువు శిఖం ఫలహారం' శీర్షికతో ప్రచురితమైన వరుస కథనాలతో అధికారులు కదిలివచ్చారు. చెరువు శిఖం భూమిలో కబ్జా వాస్తవమేనని రెవెన్యూ అధికారులు నిర్ధారించారు. శిఖంలోని అక్రమ నిర్మాణాలను తాసీల్దార్ మాధవీరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రెవెన్యూ అధికారులు తొలగించారు. సర్వే నంబర్ 155లో ఉన్నది చందన చెరువు శిఖం భూమి అని సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ.. చెరువు శిఖంలో వెలసిన నిర్మాణాలను మాత్రమే తొలగించామని చెప్పారు.
శిఖంలో ఉన్న సిమెంట్ బ్రిక్స్ తయారీ కేంద్రాన్ని, నర్సరీ నిబంధన ప్రకారం ఉంటాయా? ఉండవా? అన్న అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతామని తెలిపారు. నర్సరీలను తొలగించడానికి కొంత సమయం తీసుకుంటామని చెప్పారు. బాలాపూర్ పరిధిలో వెలసిన అక్రమ నిర్మాణాలను సైతం తొలగించామని పేర్కొన్నారు. శిఖం భూమి తమదే అంటున్న వారి నుంచి ఆధారాలు తీసుకుంటామని, పూర్తి వివరాలు వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని వివరించారు. ప్రభుత్వ భూమిలో గానీ, చెరువుల పరిధిలో గానీ కబ్జాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# భువనగిరిలో కాంగ్రెస్, బీజేపీ మిలాఖత్

### మున్సిపల్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం
### నేరేడుచర్ల విజయోత్సవంలో అపశ్రుతి



యాదాద్రి భువనగిరి/నేరేడుచర్ల, జనవరి 24: బీఆర్‌ఎస్‌ను బలహీన పరిచేందుకు కాంగ్రెస్, బీజేపీ మిలాఖత్ అయ్యాయి.
బయటకు బద్ధ శత్రువులమని నటిస్తున్న ఆ రెండు పార్టీలు.. యాదాద్రి భువనగిరి జిల్లాలో కలిసికట్టుగా ఉండి భువనగిరి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ను పడగొట్టాయి. బీఆర్‌ఎస్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్యకు వ్యతిరేకంగా జట్టు కట్టి అవిశ్వాస తీర్మానంలో నెగ్గాయి.
మంగళవారం భువనగిరి పట్టణంలోని మున్సిపాలిటీలో నిర్వహించిన అవిశ్వాస తీర్మాన సమావేశానికి ఆర్డీవో అమరేందర్ హాజరయ్యారు. మున్సిపాలిటీలో మొత్తం 35 మంది సభ్యులు, ఒక ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. అవిశ్వాసం నెగ్గడానికి 24 మంది కౌన్సిలర్లు కావాలి. మొత్తం 31 మంది చేతులెత్తారు. వీరిలో 16 మంది బీఆర్‌ఎస్, తొమ్మిది మంది కాంగ్రెస్, ఆరుగురు బీజేపీ కౌన్సిలర్లు చేతులెత్తారు. నలుగురు బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు సమావేశానికి హాజరు కాలేదు.
మొదట చైర్మన్, తర్వా త వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం నెగ్గింది. అలాగే.. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపల్ చైర్మ న్ చందమళ్ల జయబాబుపై పెట్టిన అవిశ్వా సం నెగ్గింది. స్థానిక మున్సిపల్ కార్యాలయం లో హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నీలిగొండ వెంకటేశ్వ ర్లు సమక్షంలో అవిశ్వాస తీర్మానం ఏర్పాటు చేశారు. మొత్తం 16 మందికిగానూ.. అవిశ్వా స సమావేశానికి చైర్మన్ జయబాబు, ఇద్దరు ఎక్స్ అఫీషియో సభ్యులు గైర్హాజరయ్యారు. మిగిలిన 13 మంది కౌన్సిలర్లు సమావేశానికి హాజరై అందరూ అవిశ్వాసానికి చేతులెత్తి మద్దతు తెలపడంతో అవిశ్వాసం నెగ్గిందని ఆర్డీవో తెలిపారు. కాగా.. మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం నెగ్గడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలు చేశారు. పటాకులు కాలుస్తుండగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అరిగెల్ల రవి చేతిలో ఉన్న బాంబు పేలి చేతివేళ్లు నుజ్జునుజ్జయ్యాయి.

# రూ.5 కోట్ల గన్నీ బ్యాగ్స్ గాయబ్?

### మెదక్ జిల్లాలో ఎంఎల్‌ఎస్ పాయింట్స్ అధికారులపై కేసు నమోదు



మెదక్, జనవరి 24 : మెదక్ జిల్లాలో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా రూ.5 కోట్ల విలువైన గన్నీ బస్తాలు మాయమయ్యాయి. వీటిలో మెదక్ ఎంఎల్‌ఎస్ పాయింట్‌లో పాతవి 8.05 లక్షల గన్నీ బస్తాలకు రూ.2.08 కోట్ల విలువ కాగా, కొత్తవి 3.28 లక్షల గన్నీ బస్తాలకు రూ.2.49 కోట్ల విలువ ఉంటుంది. రామాయంపేటలో 87,830 కొత్త గన్నీ బస్తాలకు రూ.66.68 లక్షలు కాగా, పాతవి 2 లక్షల గన్నీ బస్తాలకు రూ.52.52 లక్షల విలువ ఉంటుంది. ఇవన్నీ కన్పించకుండా పోయాయని సివిల్ సప్లయ్ అధికారులు తెలిపారు.

### కొన్నేండ్లుగా సాగుతున్న గోల్‌మాల్

కొన్నేండ్లుగా గన్నీ బస్తాల గోల్‌మాల్ జరుగుతున్నట్టు తెలిసింది. 50 సంచుల కట్టలు కట్టి ఇవ్వాల్సిన ఎంఎల్‌ఎస్ పాయింట్ అధికారులు, వారి ఇష్టారీతిగా గన్నీ బస్తాలను సరఫరా చేస్తుండటంతో అక్రమాలు చోటుచేసుకుంటున్నట్టు సమాచారం. మెదక్ ఎంఎల్‌ఎస్ పాయింట్ అధికారి నర్సింలుపై ఇటీవల క్రిమినల్ కేసు, రామాయంపేట ఎంఎల్‌ఎస్ పాయింట్ డీటీ సతీశ్‌పై ఆర్‌ఆర్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. కాగా, పౌరసరఫరాల శాఖ ఒక్కో కొత్త గన్నీ బస్తాను రూ.75.92 చొప్పున ధరకు కొనుగోలు చేసింది. పాత బస్తాను రూ.26కు కొనుగోలు చేసింది. ఇంత పెద్ద మొత్తంలో మాయమైన గన్నీ బస్తాలు కొనుగోలు కేంద్రం నిర్వాహకుల వద్ద ఉన్నాయా? లేక ఎంఎల్‌ఎస్ పాయింట్ అధికారులు ఎవరికైనా విక్రయించారా? అనే విషయాలపై అధికారులు విచారించాల్సి ఉన్నది.

**నాలుగు ఎంఎల్‌ఎస్ పాయింట్లపై కేసులు నమోదు..**

మెదక్ జిల్లాలో ఇప్పటివరకు నాలుగు ఎంఎల్‌ఎస్ పాయింట్లపై కేసులు నమోదు చేశాం. ఇందులో మెదక్, రామాయంపేట, తూప్రాన్, చేగుంట ఎంఎల్‌ఎస్ పాయింట్ల అధికారులపై కేసులు నమోదయ్యాయి. మెదక్, రామాయంపేటలో సుమారు 15 లక్షల గన్నీ బస్తాలు మాయమయ్యాయి. వాటి విలువ సుమారు రూ.5 కోట్ల వరకు ఉంటుంది. ఈ గోల్‌మాల్‌లో ఎంతటి వారినైనా ఉపేక్షించం. చట్టప్రకారం వారి ఆస్తులు జప్తు చేస్తాం.

# అమెజాన్‌కు భారీ జరిమానా

తమ దేశంలోని అమెజాన్ ఫ్యాక్టరీలపై $ 34.9 మిలియన్ల జరిమానా విధించినట్లు ఫ్రాన్స్ డాటా ప్రొటెక్షన్ ఏజెన్సీ వెల్లడించింది. ఉద్యోగులపై మితిమీరిన నిఘా ఉంచడమే ఇందుకు కారణంగా ఏజెన్సీ తెలిపింది. ప్యాకేజీలను ప్రాసెస్ చేసే స్కానర్ల సహాయంతో అమెజాన్ తన ఉద్యోగులపై నిఘా ఉంచిందని, 10 నిమిషాలకు మించి స్కానర్ యాక్టివ్‌లో లేకపోతే వెంటనే మేనేజ్‌మెంట్‌కు తెలిసిపోయేలా నిఘాను ఏర్పాటు చేసినట్లు ఏజెన్సీ ప్రకటించింది.

# స్వచ్ఛత ఇంకెంత దూరం?

### ఇంటింటా చెత్త సేకరణకు వాహనాలు, సిబ్బంది కొరత



ఇచ్ఛాపురం, శ్రీకాకుళం :జిల్లాలోని నగర, పురపాలికలు స్వచ్ఛ ప్రాంతాలుగా మార్చాలంటే ప్రభుత్వానికి ఇంకా చాలా చిత్తశుద్ధి అవసరం. శ్రీకాకుళం నగరపాలిక, ఆమదాలవలస, పలాస, ఇచ్ఛాపురం పురపాలికల్లో రోజుకు 126 టన్నుల చెత్త ఉత్పతి అవుతోంది. ఇందులో 110 టన్నుల చెత్త సేకరిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. అయినా చాలా ప్రాంతాల్లో చెత్త కన్పిస్తోంది. సేకరించిన చెత్తను పూర్తిస్థాయిలో ప్రాసెస్ చేసేందుకు అనుకూలంగా డంపింగ్‌యార్డులను నవీకరించాల్సి ఉంది. యార్డుకు చేరిన చెత్తను విభజించి, కుండీలు, చప్టాల ద్వారా ఎరు వుగా మార్చేందుకు ఇంకా నిర్మాణాలు, వసతులు సమకూర్చాల్సి ఉంది. ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తి స్థాయిలో సేకరించి, మొత్తాన్నీ విశాఖపట్నం విద్యుదుత్పత్తి కేంద్రానికి పంపించాల్సి ఉండగా ఇందుకూ వాహనాల కొరత ఉంది. ఇచ్ఛాపురాన్నే తీసుకుంటే ఇక్కడ రోజుకు ట న్ను పాలిథిన్ వ్యర్థాలను సేకరిస్తున్నారు. అంటే వారానికి ఏడు టన్నులు కాగా పూర్తి స్థాయిలో సేకరిస్తే ఇది పది టన్నులకుపైనే ఉంటుంది. ఇందులో నాలుగు టన్నులు మాత్రమే విశాఖపట్నానికి పంపిస్తున్నారు. దాదాపు అన్ని చోట్లా ఇదే సమస్య ఉంది. రీసైకిల్ కాని పాలిథిన్ వ్యర్థాలు ఇంకా పెద్దమొత్తంలో కనబడుతున్నాయి. వీటి నిషేధాన్ని కఠినంగా అమలు చేయాల్సి ఉంది. కాలువలు, రోడ్లు, ఖాళీ ప్రదేశాల్లో వీటిని పడేస్తుండటంతో ఇబ్బందిగా మారుతోంది. నేషనల్ గ్రీన్‌కోర్ ఆదేశాల మేరకు రిసైకిల్ అయ్యే ప్లాస్టిక్ విశాఖపట్నంకు తరలిస్తుండగా, రీసైకిల్ కాని ప్లాస్టిక్ ఎక్కడికక్కడే నిల్వ ఉండిపోతోంది. శ్రీకాకుళం నగరం చాపురం ప్రాంతంలోని ఓ వీధిలో రహదారిపై చెత్త నగరంలో పారిశుద్ధ్యం కోసం నెలకు సుమారు రూ.65 లక్షలు ఖర్చుచేస్తున్నారు. ఔట్‌సోర్సింగ్ పారిశుద్ధ్య సిబ్బంది 500 మంది, రెగ్యులర్ సిబ్బంది 73 మంది ఉన్నారు. గతేడాది విలీన పంచాయతీలు నగరపాలికలో కలిసిపోవడంతో మరో 150 మంది సి బ్బంది అవసరముంది. అందుబాటులో 42 వాహనాలుండగా మరో 15 అవసరముంది. ఇక్కడ సేకరిస్తున్న చెత్తలో 25-30 టన్నులు విశాఖపట్నంలోని ఎనర్జీ ప్లాంట్‌కు పంపిస్తున్నారు, 25 టన్నుల వరకు స్థానిక ఖాజీపేటలోని వర్మీ కంపోస్టు తయారీ, బయోగ్యాస్ ప్లాంట్‌లకు తరలిస్తున్నారు. చెత్త సంపదకేంద్ర పూర్తిస్థాయిలో చాలకపోవడంతో దాన్ని అభివృద్ధి చేస్తున్నారు. సిబ్బంది కొరతపై ఉన్నతాధికారులకు లేఖ రాశామని, అనుమతి రాగానే ఒప్పంద ప్రాతిపదికన కార్మికులను నియమించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు.

# అక్రమ తవ్వకాలు అడ్డుకోలేరా?



నరసరావుపేట:మట్టి మాఫియా స్వార్థానికి కొండలు కరిగిపోతున్నాయి. అక్రమంగా తవ్వకాలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. భారీయంత్రాలు పెట్టి రాత్రిపగలు తవ్వకాలు చేసి మట్టి తరలిస్తున్నారు. కొన్నాళ్లుగా నిరంతరాయంగా తవ్వకాలు జరుగుతుండటంతో కొండ ప్రాంతంలో భారీ గోతులు ఏర్పడి వర్షపునీరు నిలిచి చెరువును తలపిస్తోంది. ప్రజాప్రతినిధి అండతో ఇద్దరు అనుచరులు యథేచ్ఛగా కొండను తవ్వుతున్నారు. అధికార పార్టీ అండతో యథేచ్ఛగా తవ్వకాలు సాగుతున్నాయి. భూగర్భగనులశాఖ నిఘా విభాగం అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి అక్రమ తవ్వకాలను నిర్ధారించి రూ.లక్షలు జరిమానా వేసినా తవ్వకాలు ఆగకపోవడం కొసమెరుపు. ఇదీ నకరికల్లు మండలం త్రిపురాపురం కొండలో అక్రమ తవ్వకాలు తీరు. నకరికల్లు మండలం త్రిపురాపురం కొండలో నాణ్యమైన గ్రావెల్ లభిస్తోంది. అద్దంకి-నార్కట్‌పల్లి రహదారికి సమీపంలోనే కొండ ఉండటం, మట్టి తవ్వకాల ప్రాంతం వరకు మార్గం ఉండటంతో భారీయంత్రాలు పెట్టి కొండను కొల్లగొడుతున్నారు. మండలానికి చెందిన ఇద్దరు స్థానిక అధికారపార్టీ నేతలు మట్టి తవ్వకాలు, తరలింపులో కీలకపాత్ర పోషిస్తున్నారు. మట్టితో వ్యాపారం చేస్తున్నారు. నరసరావుపేట పట్టణం పరిసరాల్లో ప్రైవేటు వెంచర్లు భారీగా రావడం వీరికి కలిసొచ్చింది. వెంచర్లలో రోడ్లు వేయడానికి లోతట్టు ప్రాంతాల్లో మట్టి పోసి చదును చేయడానికి వేల ట్రక్కుల మట్టి అవసరమ వుతోంది. ఇదే అదునుగా కొండను తవ్వి ప్రైవేటు వెంచర్లకు సరఫరా చేస్తున్నారు. రెవెన్యూ పోరంబోకు భూమి కింద కొండలో కొంత ప్రాంతం ఉండటంతో అక్కడ తవ్వుతున్నారు. ఇక్కడ మట్టిని నింపుకున్న టిప్పర్లు నకరికల్లు తహశీల్దారు కార్యాలయం మీదుగా నరసరావుపేట వెళుతున్నాయి. అయినా రెవెన్యూ యంత్రాంగం మట్టి లారీలను ఆపే ప్రయత్నం చేయడం లేదు. ఇటీవలే కొండ సమీపంలో ఒకరు అనుమతులు తీసుకుని తవ్వకాలు చేస్తున్నారు. మరో ఇద్దరు ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వి తరలిస్తున్నా చర్యలు తీసుకోవడానికి యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తోంది. రాజకీయ నేతల అండదండలు ఉన్నందున అటువైపు వెళ్లడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. రోజువారీగా ఎన్ని క్యూబిక్‌మీటర్లకు అనుమతులు తీసుకుంటున్నారు? ఇప్పటివరకు ఎంత పరిమాణానికి అనుమతులు తీసుకున్నారు? తవ్విన ప్రాంతంలో తరలించిన పరిమాణం ఎంత? అన్న లెక్కలు తీస్తే అక్రమాలు బహిర్గతమవుతాయి. త్రిపురాపురం కొండ కింది వైపు నుంచి భారీ యంత్రాలతో మట్టి తవ్వి తరలిస్తున్నారు. ఇవి కొన్నాళ్లు కొనసాగితే కొండ ఆనవాలు కోల్పోయే ప్రమాదం ఉంది. కొండ పైభాగానికి వెళ్లే కొద్దీ అటవీశాఖకు చెందిన అటవీప్రాంతం ఉంది. కొండకు ఒకవైపు నుంచి తవ్వకాలు చేస్తున్నారు. ఒక్కొక్క టిప్పరు రూ.6వేల నుంచి అమ్మకాలు చేస్తున్నారు. దూరాన్ని అనుసరించి ధర పెంచుతున్నారు. దీంతో తవ్వకాలు చేస్తున్న నేతలకు రూ.లక్షల్లో సొమ్ము జేబులోకి వెళుతోంది. అనుమతులు లేకపోవడంతో రాయల్టీ రూపంలోనూ ప్రభుత్వానికి ఆదాయం రావడం లేదు. స్థానిక నేతలకు మట్టి తవ్వకాలు కల్పవృక్షంగా మారడంతో ఎంత తవ్వుకుంటే అంత సొమ్ము అన్నట్లు కాసుల పంట పండుతోంది.

# అక్రమంగా పొగాకు బేళ్ల రవాణా



టంగుటూరు:లారీల ద్వారా అక్రమంగా తరలిస్తున్న పొగాకు బేళ్లను టంగుటూరు పొగాకు బోర్డు విజిలెన్స్ అధికారుల బృందం జరుగుమల్లి మండలం కామేపల్లి సమీపంలో దాడి చేసి పట్టుకుంది. సంబంధిత వివరాలను అధికారులు వెల్లడించారు. వేలం కేంద్రం నిర్వాహకులు అట్లూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతుల ఆర్థిక పరిస్థితి బాగులేకపోవడంతో కొందరు వ్యాపారులు వారిని మభ్యపెట్టి పొన్నలూరు, కందుకూరు, కనిగిరి ప్రాంతాల నుంచి తక్కువ ధరకు భారీ ఎత్తున కొనుగోలు చేశారు. ఈ క్రమంలో లారీల్లో టంగుటూరు వైపు తరలిస్తుండగా శనివారం అర్ధరాత్రి రైతులు అందించిన సమాచారం మేరకు రెండు లారీలను పట్టుకున్నారు. మొత్తం 114 బేళ్లతో 6,800 కేజీల పొగాకును ఎస్‌జీవో గౌతమ్, క్షేత్ర సహాయకులు నవీన్, జస్వంత్‌లు గుర్తించారు. అనంతరం లారీలను అదుపులోకి తీసుకొని టంగుటూరు బోర్డుకు తరలించారు. ఈ సరకు విలువ రూ.25 లక్షలకు పైగా ఉంటుంది. 80 శాతం మేలిరకం, 20 శాతం మధ్యస్థ రకం ఉందన్నారు. కర్ణాటక బోర్డులో ఆ మధ్య పొగాకు కొనుగోళ్లు భారీగా జరిగాయి. అత్యధికంగా రూ.270 ధర పలకగా సరాసరి రూ.230 పలికింది. ఈ దఫా అదేవిధంగా ఉంటుందని భావించి కొందరు వ్యాపారులు ఇలా రైతులను మభ్యపెట్టి తక్కువ ధరలకు కొనుగోలు చేసి అక్కడ అధిక రేటుకు అమ్ముకునేందుకు ఎత్తుగడ వేశారన్నారు. పట్టుబడిన పొగాకు తమదంటూ పలువురు రైతులు వస్తున్నారని, వారు చెప్పే లెక్కలు పొంతన లేని విధంగా ఉండటంతో అసలు వ్యక్తుల కోసం విచారణ చేస్తున్నామన్నారు. కష్టించి పండించిన పంటను దళారుల మాటలకు మోసపోయి విక్రయించవద్దని బోర్డు అధికారులు సూచించారు. కాగా పొగాకు లారీలు పట్టుబడి 4 రోజులు గడిచినా అధికారికంగా వరకు ప్రకటించకపోవడం.. పైగా పది కిలోమీటర్ల దూరంలోని కొండపి బోర్డుకు తరలించకుండా టంగుటూరు తీసు కురావడం పట్ల కొందరు ప్రశ్నిస్తున్నారు. విజిలెన్స్ అధికారులు టంగుటూరు బోర్డు పరిధిలో వారు కావడంతో ఇక్కడకు తీసుకువచ్చినట్లు అధికారులు చెబుతున్నారు.

# అక్కరకు రాని వైద్య నిపుణుల సేవలు




సూళ్లూరుపేట: జిల్లాలోని 34 మండలాల్లో 65 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. వీటికి అనుబంధంగా పట్టణ ఆరోగ్య కేంద్రాలను పురపాలక, నగరపాలక సంస్థల్లో నిర్వహిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వివిధ రకాల రోగాలకు సంబంధించి నిపుణులను పంపి సేవలందించాలని ప్రభుత్వం తలచింది. ఆమేరకు చిన్నపిల్లలు, ఎముకలు, దంత, చర్మ వ్యాధి నిపుణులు సుమారు 150 మందిని ఒప్పంద, పొరుగు సేవల కింద నియమించారు. వీరు కేటాయించిన పీహెచ్‌సీకి నెలలో నాలుగు రోజులు వెళ్లాలి. ఈ కార్యక్రమాన్ని ప్రభు త్వం ఆర్భాటంగా ప్రారంభించినా క్షేత్రస్థాయిలో ఇందుకు భిన్నంగా ఉంది. వారి వైద్యసేవలు సరిగా అందడంలేదని ఆయా పీహెచ్‌సీల సిబ్బందే చెబుతున్నారు. చివరకు స్థానిక వైద్యులే పరీక్షించి మందులిచ్చి పంపుతున్నారు. వైద్య నిపుణులు వచ్చినా సమయపాలన ఉండటం లేదు. వచ్చినా హాజరు వేసుకుని ఒకరిద్దరికి సేవలందించి మెల్లగా జారుకుంటున్నట్లు విమర్శలున్నాయి. కొన్నిచోట్ల నిపుణులు వస్తారన్న విషయం సైతం ప్రజలకు తెలియడం లేదు. ప్రభుత్వం పొరుగు, ఒప్పంద పద్ధతిలో నియమించిన వైద్యుల్లో 90 శాతం మంది ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్నారు. మరికొందరు పట్టణాలు, నగరాల్లో సొంత ఆసుపత్రులు నడుపుతున్నారు. ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోజుకు మూడుగంటలపాటు విధులు నిర్వహించాల్సి ఉంది. వీరి గురించి పారా సిబ్బంది, ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు గ్రామాల్లో ప్రచారం చేసి నిపుణుల వైద్య సేవలందేలా చూడాల్సి ఉంది. అయితే ఇలాంటి కార్యాచరణ ఎక్కడా అమలులో లేదు. సూళ్లూరుపేట మండలం పేర్నాడులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్థానికంగా పనిచేసే వైద్యులే సక్రమంగా వెళ్లరు. నిపుణుల గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. దొరవారిసత్రం మండలంలోని తొగరాముడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిపుణులైన వైద్యులు రావడం లేదని సిబ్బందే చెబుతున్నారు. ఈ విషయమై జిల్లా వైద్యాధికారులు మాట్లాడటానికి ఇష్టపడటం లేదు.

# ఆడపిల్లలు పుడితే తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దు

**- బాలికల దినోత్సవం లో సీడీపీఓ సునంద**



మద్నూర్: మద్నూర్ మండల కేంద్రంలో గల అంగన్ వాడి కేంద్రాలలో బాలికల దినోత్సవం సందర్భంగా బుధవారం టీచర్స్ కాలనీలో గల అంగన్వాడి కేంద్రంలో అలాగే ఇందిరా నగర్ కాలనీలో గల అంగన్వాడి కేంద్రాల్లో బాలికల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సీడీపీఓ సునంద హాజరుకాగా ముఖ్య అతిథిగా స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు సంగీత కుశాల్ పాల్గొన్నారు. ఇద్దరు బాలికలు ఉన్న అమ్మలు, చెట్ల మొక్కలను పెట్టడం జరిగింది. సీడీపీఓ సునంద మాట్లాడుతూ.. బాలిక దినోత్సవం సందర్భంగా భేటీ పడావో భేటీ బచావో ప్రతి ఆడపిల్ల చదువుకోవాలి. ఆడపిల్లలు పుడితే వారి అమ్మానాన్నలు ఎటువంటి బాధ పడొద్దని, ప్రతి ఆడబిడ్డకు చదువు నేర్పించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆడపిల్లల కోసం పుట్టినప్పటి నుండి పెద్దగా అయ్యేవరకు చదువు పట్ల అన్ని రకాల వసతులు కల్పిస్తోందని, కాబట్టి ఈరోజు అన్ని అంగన్వాడి కాంద్రాలలో బాలికలు కలిగిన అమ్మలతో చెట్ల మొక్కలను పెట్టడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సంగీత కుశాల్, సీడీపీఓ సునంద, సూపర్వైజర్ కవిత, టీచర్లు కళావతి, చెంపబాయి, ఆయమ్మలు, పిల్లలు, పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్కీమ్ల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి: సీఐటీయూ



కంటేశ్వర్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ స్కీముల రక్షణ స్కీం వర్కర్ల హక్కుల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం నిజామాబాద్ జిల్లా ఎంపీ అరవింద్ నివాసంలో పార్లమెంటు సభ్యులు లేకపోవడం వల్ల పిఏ నారాయణ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శంకర్ గౌడ్ నూర్జహాన్ మాట్లాడుతూ..అంగన్వాడీ, ఆషా, మధ్యాహ్న భోజనం, కస్తూరిభా గ్రామీణ ఉపాధి హామీ. ఎన్హెచ్ఎంలోని వివిధ స్కీమ్లు, ఐకెపి విఓఏలు, సర్వశిక్షా అభియాన్ తదితర 72 స్కీముల్లో దేశవ్యాప్తంగా స్కీమ్ వర్కర్లు పని చేస్తున్నారు. ఇందులో దేశంలో ఒక కోటి మంది, మన తెలంగాణ రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది స్కీమ్ వర్కర్లు గత 40 సం?లకు పైగా పని చేస్తున్నారు. ఈ స్కీమ్ల ద్వారా ప్రభుత్వ సేవలను గ్రామీణ, పట్టణ, గిరిజన ప్రాంతాలలో ఉన్న అత్యంత పేదలకు అందించడంలో స్కీమ్ వర్కర్లు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారు, వీరిలో మహిళలు, బడుగు, బలహీన వర్గాలకు చెందినవారే అత్యధికమంది ఉన్నారు. అత్యంత కీలక పథకాల నిర్వహణలో పనిచేస్తున్న వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో ఒకవైపు ఆకాశన్నంటుతున్న నిత్యావసర సరుకుల ధరలు, మరోవైపు చాలీచాలని వేతనాలతో స్కీమ్ వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మోయలేని పని భారంతో కునారిల్లుతున్నారు. 2013 మే నెలలో 45 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, స్కీమ్ల ప్రైవేటీకరణ ఆపాలని తీర్మానం చేసింది. ఈ నిర్ణయం జరిగి 10 సం?లు దాటింది. అయినా కేంద్ర ప్రభుత్వం వీటిని అమలు చేయకపోవడం వల్ల స్కీమ్ వర్కర్లు తీవ్రంగా నష్టపోతున్నారు.కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్కీమ్లను నిర్వీర్యం చేసే అనేక ప్రయత్నాలు చేస్తున్నది. స్కీమ్లకు బడ్జెట్ను 60%నికి తగ్గించింది స్కీమ్లను ఎప్పుడైనా నిలుపుదల చేసే విధంగా అధికారాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్నది. దీని అమలు కోసం గతంలో ఉన్న ప్రణాళికా సంఘాన్ని రద్దు చేసి, దీని స్థానంలో నీతి అయోగ్ను తెచ్చింది. గత కొంత కాలంగా స్కీమ్లను స్వచ్ఛంద, ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని నిర్ణయం చేస్తున్నది. ఈ నష్టదాయకమైన నిర్ణయాలు అమలు జరిగితే స్కీమ్ వర్కర్ల ఉపాధితో పాటు పేద ప్రజలకు స్కీమ్ల ద్వారా అందుతున్న సేవలు దూరమవుతాయి. దేశంలో ఆకలితో అలమటించే వాళ్ళ సంఖ్య. పేదరికం, నిరుద్యోగం ఈ కాలంలో అనేక రెట్లు పెరిగాయి. ఇలాంటి పరిస్థితిలో ప్రజలకు స్కీమ్ల సేవలు మరింత అవసరం. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా తన పరిధిలో ఉన్న సమస్యలు, ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో స్కీమ్ వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి. ఈ పరిస్థితుల్లో స్కీముల రక్షణ, స్కీమ్ వర్కర్ల హక్కుల సాధనకై స్కీమ్ వర్కర్ల ఆలిండియా కన్వెన్షన్ పిలుపులో భాగంగా మన రాష్ట్రంలోని స్కీమ్ వర్కర్లందరూ ఈరోజు అనగా 2024 జనవరి 24న దేశవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అందులో భాగంగా మేము కూడా ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొని తమరికి ఈ వినతి పత్రాన్ని సమర్పిస్తున్నాము. తమరు స్కీమ్ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోవాలని సిఫారసు చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ వినతి పత్రాన్ని పంపించి, పరిష్కారం కోసం కృషి చేయాల్సిందిగా కోరుతున్నాము అని తెలిపారు. అలాగే వాళ్ళు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతున్నామన్నారు. ఐసిడిఎస్, ఎండిఎంఎస్, ఎన్హెచ్ఎం తదితర స్కీమ్ల ప్రైవేటీకరణ ఆపాలి. బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలి. ఎన్ఐవి-2020 మరియు డిజిటల్ హెల్త్ మిషన్ని ఉపసంహరించుకోవాలి. స్కీమ్ వర్కర్లందరినీ పర్మినెంట్ చేయాలి. 45వ ఐఎల్సి సిఫారసుల ప్రకారం స్కీమ్ వర్కర్లందరికీ కనీస వేతనం రూ. 26,000/-లు చెల్లించాలి. స్కీమ్ వర్కర్లందరికీ నెలకు రూ. 10,000/-లు పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐఐ, గ్రాట్యుటీ మొదలైన అన్ని సామాజిక భద్రతా చర్యలను అమలు చేయాలి. అన్ని రాష్ట్రాల్లోని వివిధ రకాల స్కీమ్ వర్కర్లకు ఒకే విధమైన సర్వీస్ రూల్స్ ఉండాలి. 4 లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలి. స్కీమ్ వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలి. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో స్కీమ్ వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా ఉపాధ్యక్షురాలు వాణి, భూమవ్వ అనీష్ అనసూయ సరస్వతి సరిత స్వప్న శోభ సునీత ఆశా యూనియన్ జిల్లా కోశాధికారి రేణుక ఉపాధ్యక్షురాలు సుకన్య, స్వప్న, మధ్యాహ్న జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

**- సీఐటీయూ దుండిగల్ మండల కన్వీనర్ బి. లింగస్వామి**



దుండిగల్: దుండిగల్ మున్సిపల్ కార్మికుల సమస్యలు చాలా సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని సీఐటీయూ దుండిగల్ మండల కన్వీనర్ బి. లింగస్వామి కోరారు. మున్సిపల్ కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ దుండిగల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వారికి ప్రతినెలా సబ్బులు, కొబ్బరి నూనెలు, ఆరోగ్య పరికరాలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా ప్రమాదంలో కార్మికులు మరణిస్తే రూ. 25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని, దహన సంస్కారాలకు రూ. 30 వేలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా వయసు మీరిన కార్మికులను తొలగిస్తే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్గా రూ.పది లక్షలు ,వారసులు లేని వారికి 15 లక్షలు ఇవ్వాలని కోరారు. మున్సిపల్ కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, పెన్షన్లు, ఇల్లు లేని వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తానన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి కార్మికులకు రావలసినటువంటి బట్టలు, సబ్బులు, నూనెలు, చెప్పులు, ఆరోగ్య పరికరాలు వచ్చే విధంగా చేస్తానని తెలిపారు. సంబంధిత అధికారులతో కార్మికుల ముందే మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ యూని యన్ జిల్లా అధ్యక్షుడు సత్యం, నరసింహ, ఎల్లయ్య, సురేందర్, పెంటేష్, మధు, రవి, జగన్, జయేందర్ , అమృత, బాలమణి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# మంజూరైన నిధులు నిలిపేయడం దారుణం

బడంగ్పేట్: మహేశ్వరం నియోజకవర్గ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ రూ.175 కోట్ల స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ మంజూరు చేస్తే..ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ఫండ్ను నిలిపి వేయడం దారుణమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. జల్పల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై మంగళవారం మున్సిపల్ కార్యాల యంలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ పెండింగ్ ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు.

ప్రస్తుతం జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో 45 కోట్ల రూపాయల నిధులకు సంబంధించిన పనులు జరుగుతున్నాయని అన్నారు. వెంటనే ఆ పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికలకు ముందు కేసీఆర్ రూ. 25 కోట్లను జల్పల్లి మున్సిపాలిటీకి మంజూరు చేస్తే.. వాటిని నిలిపివేశారని మండిపడ్డారు. ఈ మున్సిపాలిటీ పరిధిలో పూర్తిగా పేదవారు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజలపై అభిమానం ఉంటే, వెంటనే ఆ నిధులను విడుదల చేసి అభివృద్ధికి సహకరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కారానికి రిజర్వాయర్లు, వాటర్ లైన్లు వేస్తున్నట్లు వాటి పురోగతిపై సమీక్షించారు. అవసరం ఉన్న దగ్గర బోర్ల రిపేర్లు కూడా చేపట్టాలన్నారు. మున్సిపల్ పరిధిలో అధికారులు ప్రజా పాలన దరఖాస్తులపై దృష్టి పెట్టడటంతో..కాలనీల్లో చెత్తా చెదారం నిండిపోయిందని అన్నారు.

వీటి పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు, కౌన్సిలర్ల సహకారంతో స్వచ్ఛ మున్సిపాలిటీగా మార్చాల న్నారు. ఈ సమావేశంలో చైర్మన్ అబ్దుల్లా సాధి, వైస్ చైర్మన్ ఫర్హా నాజ్, కమిషనర్ వసంత, డీఈఈ వెంకన్న, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం నిధులను కేటాయించాలి

**- ఆర్థిక మంత్రి ఈ బడ్జెట్ లో విద్యా రంగం అభివృద్ధికి చొరవ చూపాలి: ఎస్ఎఫ్ఐ**




కంటేశ్వర్: నూతన ప్రభుత్వం బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని ఆర్థిక మంత్రి ఈ బడ్జెట్ లో విద్యారంగం అభివృద్ధికి చొరవ చూపాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో విద్యారంగానికి అధిక బడ్జెట్ ను కేటాయించాలని పుస్తకాలతో వినూత్నంగా ప్రభుత్వానికి తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోడ అనిల్ మాట్లాడుతూ.. గత పాలకుల ప్రభుత్వంలో విద్యారంగం నిర్వీర్యం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరిలో నిర్వహించే బడ్జెట్ సమావేశాలలో కొఠారి కమిషన్ పేర్కొన్నట్టుగా రాష్ట్రాలలో విద్యారంగానికి 30 శాతం నిధులను కేటాయించాలని నూతన ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. అదేవిధంగా బడ్జెట్ సమావేశాలకు ముందుగానే విద్యారంగం అభివృద్ధి కోసం స్పష్టమైన నివేదికను ప్రభుత్వం తయారు చేయాలని సూచించారు. దానితోపాటుగా ఈ సమావేశాల ముందుగానే విద్యాశాఖ మంత్రి పోర్ట్ ఫోలియో ను నియమించాలని ఆయన అన్నారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను ఫీజు రియంబర్స్మెంట్లను సకాలంలో విడుదల చేయాలని అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని అన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలను నెలకొల్పి ఉన్నవాటిలో ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని, మధ్యాహ్న కార్మికుల మిడ్ డే మీల్స్ బిల్లులను విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని అన్నారు. ఈ బడ్జెట్లో విద్యారంగానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విగ్నేష్, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పి మహేష్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు దీపిక, నాయకులు సందీప్, గణేష్, సురేష్, బాబు రావ్ వరదరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన నారాయణ విద్యార్థిని శ్రీనిధి




కంటేశ్వర్: ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డులో నిజామాబాద్ నగరానికి చెందిన నారాయణ పాఠశాల విద్యార్థిని శ్రీనిధి రికార్డు పొందిందని నారాయణ పాఠశాల ఏజీఎం శివాజీ తెలిపారు. ఈ మేరకు బుధవారం నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ లో గల నారాయణ పాఠశాల ఆవరణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ పాఠశాల ఏజీఎం శివాజీ మాట్లాడు తూ.. పాఠశాలకు చెందిన శ్రీనిధి పిపి 1 విద్యార్థిని, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో అర్హత సాధించిందన్నారు. చిన్నారి ప్రయత్నాలను నైపుణ్యాలను సాహసాన్ని గుర్తించి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో పేరు సాధించిందని, అందుకు తమ పాఠశాల తరఫున అభినందిస్తున్నామన్నారు. నాలుగు సంవత్సరాల విద్యార్థిని చిన్న వయసులోనే 28 భారతీయ రాష్ట్రాల రాజధానులు పేర్లు అడగగానే చెబుతుంది అలాగే, 9 జాతీయ చిహ్నాలు, ఐదు జ్ఞానేంద్రియాలు, గాయత్రి మంత్రం, గణితంలో రెండో ఎక్కాలను చదవడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డు కూడా సాధించిందని తెలిపారు.

తమ పాఠశాలలో ఇలాంటి విద్యార్థులు చదవడం తమ పాఠశాలకే గౌరవ కారణమని అన్నారు. తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులలో ఎలాంటి ప్రతిభ ఉన్న వారిని గుర్తించి వారిని ఆ రంగాలలో ప్రోత్స హిస్తామని అయన పేర్కొన్నారు. విద్యార్థిని శ్రీ నిధితో పాటు, తల్లిదండ్రులు వెంకటేష్ సుష్మ రాణి, లను నారాయణ పాఠశాల తెలంగాణ జిఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం శివాజీ పాటిల్, ప్రిన్సిపల్ జోష్ణ ఉపాధ్యాయ బృందం అభినందించి సన్మానించారు.

# రైతు రుణ మాఫీపై సర్కార్ కసరత్తు.. కటాఫ్ డేట్ ఎప్పుడంటే..!



అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రజలకు భారీ హామీలు ఇచ్చింది. ముఖ్యంగా రైతులకు చాలా హామీలు ప్రకటించింది. అందులో రైతు రుణ మాఫీ, రైతు భరోసా, రైతు కూలీలకు డబ్బులు ప్రముఖంగా ఉన్నాయి.

ఈసారి పాత పద్ధతిలోనే రైతు బంధు జమ చేస్తున్నారు. వానకాలం నుంచి రైతు భరోసా అమలు చేయనున్నారు. ఇప్పటి వరకు ఎకరానికి రూ. 10 ఇస్తుండగా.. రైతు భరోసాలో భాగంగా ఎకరానికి రూ. 15 వేలు ఇవ్వనున్నారు.

గత బడ్జెట్లో రైతుబంధుకు రూ. 15070కోట్లు కేటాయించారు. గత సర్కారు 54 ఎకరాల వరకు రైతుబంధు అమలు చేస్తూ వస్తోంది. అయితే కొత్త ప్రభుత్వం రైతు భరోసాకు పరిమితులు విధించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇందుకోసం వ్యవసాయశాఖ అధికారులు గైడ్?లైన్స్ రూపొందించే పనిలో పడ్డారు. ఇదివరకు బీడు భూములు, రియల్ ఎస్టేట్ భూములు, ప్రాజెక్టుల కింద సేకరించిన భూములకు రైతు బంధు డబ్బులిచ్చారని వార్తలు వచ్చాయి. అలాగే ఎన్ని ఎకరాలున్నా కూడా రైతు బంధు ఇచ్చారు. వ్యాపారులు, సినీ ప్రముఖులకు రైతు బంధు వచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి.

రైతు భరోసాకు పరిమితులు విధించాలని డిమాండ్ ఎప్పటి నుంచో కొనసాగుతోంది. ఇక రైతు రుణ మాఫీకి సంబంధించి సర్కార్ కసరత్తు చేస్తోంది. రైతు రుణ మాఫీకి రూ. 40 వేల కోట్లు అవసరమని వ్యవసాయ శాఖ అధికారులు ప్రతిపాదన సిద్ధం చేశారు. గత బడ్జెట్లో వ్యవసాయానికి రూ. 26,831కోట్లు కేటాయింపులు చేశారు. అయితే ఈ సారి అదనంగా మరో రూ. 14వేల కోట్ల ప్రతిపాదనలు అధికారులు చేర్చారు. ఇందులో రైతు రుణ మాఫీ నిధులు లేవు. రుణ మాఫీ కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాల్సి ఉంటుంది.

రైతు రుణ మాఫీ కటాఫ్ పై కూడా ప్రస్తుతం చర్చ కొనసాగుతోంది. గత సర్కారు చేస్తామని చెప్పిన రూ.లక్ష రుణమాఫీ దాదాపు రూ. 22వేల కోట్ల వరకు ఉండగా ఇందులో రూ. 13వేల కోట్ల వరకే మాఫీ చేసింది. మిగిలిన రుణమాఫీతో పాటు తాజాగా రూ. 2లక్షల రుణమాఫీకి నిధుల కేటాయింపుపై అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. రైతు రుణ మాఫీ కోసం ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసే అవకాశం ఉంది. కార్పొరేషన్ ద్వారా బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొచ్చి రుణ మాఫీ చేసే అవకాశం ఉంది.

# పటిష్ట ప్రణాళికలతో ముందుకు వెళ్లాలి

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**- ఐడీఎల్ చెరువు పరిశీలన**



కేపీహెచ్బీ: ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పటిష్ట ప్రణాళికలు తో ముందుకు వెళ్లాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం ఐడిఎల్ చెరువు వద్ద అధికారులతో ఆ ప్రాంతాన్ని ఎమ్మెల్యే పరిశీ లించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధా నంగా నాలా అభివృద్ధి కోసం ఇక్కడున్న ప్రాంత వాసులకు ముఖ్యంగా స్వాన్ లేక్ అపార్ట్ మెంట్ వాసులు, ఇతర బస్తి వాసులకు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకో వాలని పలు సూచనలు చేశారు. ఏదైనా ఇబ్బంది ఉన్న ఎడల తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టే వారికి నాలాల కోసం తగిన సూచనలు ఇవ్వాలని చెప్పారు. మాజీ కార్పొరేటర్ బాబురావు. ఇరిగేషన్ ఈఈ నారాయణ, టౌన్ ప్లానింగ్ అధికారి ఉమా దేవి, ఈఈ సత్యనారాయణ , డీఈ ఆనంద్, జలమండలి, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు. జోనల్ కమిషనర్తో ఎమ్మెల్యే, కార్పొరేటర్లు సమావేశం కూకట్పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్తో మున్సిపల్ కార్యాలయంలో ఆయనతో పాటు కార్పొరేటర్లు సమావేశమయ్యారు. ముందుగా పుష్పగుచ్ఛం అందించి అభినంద నలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలాలు అభివృద్ధి చేసి రిటర్నింగ్ వాల్స్ నిర్మించాలన్నారు. పార్కులు, గ్రేవీ యార్డులు రోడ్లకు సంబంధించి ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలకు ఇబ్బంది లేకుండా సత్వరమే నిధులు మంజూరు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయా లని తెలిపారు. తనను భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజల కు కృతజ్ఞతలు తెలుపుతూ.. ప్రభుత్వం ఏదైనా అందరం కలిసికట్టుగా పనిచేసి ప్రజల కోసమే తాము న్నామనే భరోసా కల్పించాలన్నారు. దీంతో జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి పండాల సతీష్ గౌడ్, పగుడాల శిరీష బాబూరావు, మాజీ కార్పొరేటర్ బాబురావు పాల్గొన్నారు.

# డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని పునరుద్ధరించాలి

## - 1,800 మంది సంతకాలతో ఎన్‌సిఈఆర్‌టి డైరెక్టర్‌కు లేఖ

న్యూఢిల్లీ బ్యూరో : సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఈ) పదో తరగతి పాఠ్యాంశాల్లోని సైన్స్ సిలబస్ నుంచి జీవ పరిణామ సిద్ధాంతాన్ని ఉపసంహరించాలని ఎన్‌సిఈఆర్‌టి తీసుకున్న నిర్ణయంపై శాస్త్రవేత్తలు, సైన్స్ టీచర్లు, విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. సైంటిఫిక్ టెంపర్‌ను అభివృద్ధి చేసుకోవడం కోసం పరిణామ ప్రక్రియను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. దీని గురించి విద్యార్థులకు తెలియజేయకపోవడాన్ని తప్పుబట్టారు. దేశవ్యాప్తంగా సభ్యులుగల స్వచ్ఛంద సంస్థ బ్రేక్‌త్రూ సైన్స్ సొసైటికి చెందిన ఈ శాస్త్రవేత్తలు, సైన్స్ టీచర్లు, విద్యావేత్తలు బహిరంగ లేఖను రాశారు. పాఠ్యాంశాల నుంచి జీవ పరిణామాన్ని తొలగించడానికి వ్యతిరేకంగా ఈ లేఖను రాశారు. సెకండరీ ఎడ్యుకేషన్‌లో డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పదో తరగతి సిలబస్ నుండి బయోలాజికల్ ఎవల్యూషన్ థియరీని తొలగించాలని కేంద్రం ఉన్నత పాఠశాల పాఠ్యప్రణాళిక బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని విమర్శించారు. ఇది పాఠశాల సైన్స్ విద్యకు "ప్రమాదకరమైన మార్పు" అని పేర్కొన్నారు. ఈ లేఖపై దాదాపు 1,800 మంది సైంటిస్టులు, సైన్స్ టీచర్లు, విద్యావేత్తలు సంతకాలు చేశారు. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టిఐఎఫ్ఆర్), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఈఆర్), ఐఐటిలు వంటి ప్రముఖ సంస్థలకు చెందినవారు సంతకాలు చేశారు. సంతకం చేసినవారిలో కలకత్తాలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నుండి భౌతిక శాస్త్రవేత్త సౌమిత్రో బెనర్జీ ఉన్నారు. బెంగుళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నుండి జీవశాస్త్రవేత్త రాఘవేంద్ర గడగ్కర్, బెంగళూరు నేషనల్ సెంటర్ ఫర్ బయోలాజికల్ సైన్సెస్ డైరెక్టర్, జీవశాస్త్రవేత్త ఎల్.ఎస్ శశిధర, ముంబై హోమీ భాభా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ నుండి ఖగోళ భౌతిక శాస్త్రవేత్త అనికేత్ సూలే, ఐఐఎస్ఈఆర్ పూణే నుండి జీవశాస్త్రవేత్త సుధా రాజమణి తదితరులు ఉన్నారు. ఎన్‌సిఇఈఆర్‌టి డైరెక్టర్‌కు ఇమెయిల్ పంపారు. సైన్స్ ప్రాథమిక ఆవిష్కరణ గురించి విద్యార్థులకు తెలియకపోతే, వారి ఆలోచనా ధోరణి కుంటుపడుతుందని తెలిపారు. పరిణామ జీవ శాస్త్రాన్ని అర్థం చేసుకోవడం,



దానిపై పట్టు సంపాదించడం జీవ శాస్త్రంలోని ఉప శాఖలకు చాలా ముఖ్యమని, అంతేకాకుండా, మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి కూడా చాలా కీలకమని తెలిపారు. సమాజాలుగా, దేశాలుగా మనం ఎదుర్కొంటున్న అనేక సమస్యలతో మనం ఏ విధంగా వ్యవహరించాలనే అంశాన్ని అత్యధికంగా ప్రభావితం చేసే శాస్త్ర విభాగం పరిణామ జీవ శాస్త్రమని తెలిపారు. ఔషధాలు, వైద్య రంగం నుంచి ఎపిడమియాలజీ, ఎకాలజీ, పర్యావరణం వంటివాటి నుంచి మానసిక ఆరోగ్య శాస్త్రం వరకు అన్నింటిలోనూ ఏ విధంగా వ్యవహరించాలో నిర్ణయించుకోవడంపై అత్యధిక ప్రభావం చూపే శాస్త్ర విభాగం పరిణామ జీవ శాస్త్రమని తెలిపారు. తోటి మానవులను మనం ఏవిధంగా అర్థం చేసుకోవాలి? జీవితంలో వారి స్థానం ఏమిటి? అనే అంశాలకు కూడా దీనితో సంబంధం ఉందన్నారు. మనలో చాలా మంది బాహాటంగా తెలుసుకోకపోయినప్పటికీ, ఏదైనా మహమ్మారి ఏ విధంగా వృద్ధి చెందుతుంది? కొన్ని జీవులు ఎందుకు అంతరించిపోతు న్నాయి? వంటి అనేక ఇతర ముఖ్యమైన అంశాల గురించి మనం అర్థం చేసుకోవడానికి సహజ ఎంపిక సిద్ధాంతాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఎన్‌సిఈఆర్‌టి ఇటీవల విడుదల చేసిన డాక్యుమెంట్‌లో పదో తరగతి పాఠ్య పుస్తకాల్లో సైన్స్ సబ్జెక్టులో చాప్టర్-9ను కేవలం 'హెరెడిటీ'గా మాత్రమే ఉంచినట్లు తెలిపింది. అంతకుముందు ఈ చాప్టర్ 'హెరెడిటీ అండ్ ఇవల్యూషన్' అని ఉండేది. ఈ చాప్టర్ నుంచి తొలగించిన భాగాల్లో, చార్లెస్ రాబర్ట్ డార్విన్, ఆరిజిన్ ఆఫ్ లైఫ్ ఆన్ ఎర్త్, మాలెక్యులార్ ఫైలోజెనీ, ఇవల్యూషన్, ట్రేసింగ్ ఇవల్యూషనరీ రిలేషన్‌షిప్స్ వంటివి ఉన్నాయి.

# ఆంక్షలు అధిగమిస్తూ..

## లోకేశ్ పాదయాత్ర 1000 కి.మీ. పూర్తి




అమరావతి : తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేశ్ చేపట్టిన పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలో ఈ మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా లోకేశ్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. యువగళం పేరుతో జనవరి 27వ తేదీన కుప్పంలో ప్రారంభమైన పాదయాత్ర.. ఇప్పటి వరకు ఉమ్మడి చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో సాగింది. ప్రస్తుతం కర్నూలు జిల్లాలో కొనసాగుతోంది. రాజకీయాల్లోకి అడుగు పెట్టిన తర్వాత లోకేశ్ ఇంత సుదీర్ఘ రాజకీయ యాత్రను చేపట్టడం ఇదే మొదటిసారి. పార్టీ ప్రధాన కార్యదర్శిగా పదేళ్ల క్రితం రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన గతంలో మంత్రిగా పనిచేశారు. ప్రతిపక్ష పాత్రలో మరింత క్రియాశీలక పాత్ర పోషించేందుకు పాదయాత్రను ఎంచుకొన్నారు. పాదయాత్రలో... మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేల అవినీతిని వారి నియోజకవర్గాల్లోనే ఎండగడుతూ టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతున్నారు. మంత్రి పెద్దిరెడ్డి నియోజకవర్గం పుంగనూరులోనూ లోకేశ్ విమర్శల దాడి ఆపలేదు. మంత్రి, ఆయన అనుచరులపై వస్తున్న అవినీతి ఆరోపణల గురించి ప్రస్తావించారు. ధర్మవరంలో అధికార పార్టీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి భూ ఆక్రమణలకు పాల్పడ్డారంటూ డ్రోన్‌తో తీసిన చిత్రాలను లోకేశ్ విడుదల చేయడం సంచలనం కలిగించింది. కర్నూలు జిల్లాలో మంత్రి గుమ్మనూరు జయరాం, ఎమ్మెల్యే శ్రీదేవికి సంబంధించి భూ ఆక్రమణలపై ఆయన లేవనెత్తిన అంశాలు చర్చనీయాంశమయ్యాయి. లోకేశ్ పాదయాత్రకు ఆటంకాలు కలిగించేందుకు అధికారులు ఎన్నో ఆంక్షలు విధించారు. జీవో 1 పేరుతో చిత్తూరు జిల్లాలో పోలీసులు పాదయాత్రపై ఉక్కుపాదం మోపారు. లోకేశ్‌పై మూడుచోట్ల కేసులు పెట్టారు. ఆయన చుట్టూ ఉన్నవారిపై కనీసం 25కేసులు నమోదయ్యాయి. పాదయాత్రలో రైతులు, కార్మికులు, మహిళలు, ఎస్సీలు, బీసీలు, వివిధ వర్గాల ప్రజలతో లోకేశ్ సమావేశమై వారి సమస్యలు తెలుసుకొంటున్నారు. ఇప్పటి వరకు 27 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 14, ఉమ్మడి అనంతపురం జిల్లాలో 9, ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇప్పటికి 4 నియోజకవర్గాల్లో పాదయాత్ర సాగింది. ఇప్పటి వరకు రోజుకు సగటున 13కిలోమీటర్లు నడిచారు. ఇప్పటి వరకు లోకేశ్ పాదయాత్రకు రెండుసార్లు మాత్రమే విరామం ఇచ్చారు. సినీ నటుడు, బంధువు తారకరత్న మరణించినప్పుడు అంత్యక్రియల్లో పాల్గొనేందుకు ఒకసారి, పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సమయంలో పోలీసులు నోటీసు ఇవ్వడంతో మరోసారి విరామం ఇవ్వాల్సి వచ్చింది. ఈ రెండు సందర్భాలు మినహా ఆదివారం సహా అన్ని రోజులూ యాత్ర కొనసాగుతోంది. పాదయాత్రలో లోకేశ్ సెల్ఫీ చాలెంజ్ పేరుతో ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన పరిశ్రమలు, అభివృద్ధి కార్యక్రమాల వద్ద సెల్ఫీ దిగి.. ఇలాంటిది ఏదైనా వైసీపీ ప్రభుత్వం చేసుంటే చెప్పాలని చాలెంజ్ చేస్తున్నారు. అలాగే వైసీపీ హయాంలో మూసివేసిన అన్న క్యాంటీన్ భవనాలు, అమల్లోకి రానిదిశ చట్టం కింద ఏర్పాటైన పోలీస్ స్టేషన్లు, ఫిష్ ఆంధ్రా పాయింట్ల వద్ద కూడా సెల్ఫీలు దిగి పోస్టు చేస్తున్నారు. పాదయాత్రలో 'సెల్ఫీ విత్ లోకేశ్' కార్యకర్తలను ఆకట్టుకుంటోంది. రాత్రి బస చేసిన చోట ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. లోకేశ్‌తో సెల్ఫీ దిగాలని కోరుకునే కార్యకర్తలు, ప్రజలకు గంటపాటు సమయం కేటాయిస్తున్నారు. ఇందుకోసం కొత్త టెక్నాలజీని వాడుతున్నారు. లోకేశ్‌తో సెల్ఫీ దిగాక ఫేస్ రికగ్నేషన్ టెక్నాలజీ ద్వారా ఆ వ్యక్తి వాట్సప్ నెంబర్‌కు దానంతట అదే వెళ్లిపోతోంది. సగటున రోజుకు 1000–1500 మంది సెల్ఫీలు దిగుతున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# వాణిజ్య పన్నుల శాఖపై

## కేఆర్ సూర్యనారాయణ సంచలన ఆరోపణలు



అమరావతి: ప్రభుత్వం, వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులపై వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణసంచలన ఆరోపణలు చేశారు. అవినీతి అధికారులను ప్రభుత్వం వెనకేసుకొస్తున్నట్టుగా కనిపిస్తోందని ఆరోపించారు. ఉన్నతాధికారులను ప్రశ్నిస్తున్న ఎస్సీ ఉద్యోగులను టార్గెట్ చేస్తున్నారంటూ విమర్శలు గుప్పించారు. సంబంధిత ఉన్నతాధికారులపై అట్రాసిటి కేసు పెడతామని కేఆర్ హెచ్చరించారు. బాధలు చెప్పుకుందామంటే మంత్రి బుగ్గన అందుబాటులో లేరంటూ సూర్యనారాయణ నిర్వేదం వ్యక్తం చేశారు. వాణిజ్య పన్నుల శాఖలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నియామకాలపై కేంద్రానికి కూడా ఫిర్యాదు చేస్తామంటూ కేఆర్ వార్నింగ్ ఇచ్చారు. "వాణిజ్య పన్నుల శాఖ విశాఖ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు బడ్జెట్ ఇవ్వలేదు. బడ్జెట్ లేకున్నా కార్పోరేట్ ఆఫీస్ హంగులతో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. బడ్జెట్ కేటాయింపులు లేకుండా ఏర్పాటు చేసిన ఆ కార్యాలయం ప్రారంభోత్సవానికి మంత్రి బుగ్గన, ఉన్నతాధికారులు వెళ్లారు. కార్యాలయం ఏర్పాటుకు వసూళ్లు చేశారంటూ ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఉన్నతాధికారి సుధాకర్ సహా ఐదుగురుపై ఆరోపణలు వచ్చాయి. కానీ కింది స్థాయిలో ఉన్న నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేశారు. ఏ-1గా ఉన్న విశాఖ వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ సుధాకర్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..? దొంగతనం చేసిన అధికారులను వదిలి ఉద్యోగులపై అకారణంగా చర్యలు తీసుకున్నారు. వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులు తప్పు చేసిన వాళ్లను వెనకేసుకొస్తున్నారు.మంత్రి బుగ్గనకు చెబుదామంటే అందుబాటులో ఉండడం లేదు." అని కేఆర్ సూర్యనారాయణ చెప్పుకొచ్చారు. "మంత్రి బుగ్గన కార్యాలయంలో కూడా బాధ్యాయుతమైన వ్యక్తులు లేరు. వాణిజ్య పన్నుల శాఖ జోన్-1 పరిధిలోని బదిలీల్లో అవకతవకలు జరిగాయి. సీఎస్‌కు లేఖ రాసినందుకే సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వరీని సస్పెండ్ చేశారు. ఎస్సీ వర్గానికి చెందిన సీనియర్ అసిస్టెంటును సస్పెండ్ చేయడం ఎస్సీ అట్రాసిటీ పరిధిలోకి వస్తుంది.చేసిన ఆ కార్యాలయం ప్రారంభోత్సవానికి మంత్రి బుగ్గన, ఉన్నతాధికారులు వెళ్లారు. కార్యాలయం ఏర్పాటుకు వసూళ్లు చేశారంటూ ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఉన్నతాధికారి సుధాకర్ సహా ఐదుగురుపై ఆరోపణలు వచ్చాయి. కానీ కింది స్థాయిలో ఉన్న నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేశారు. ఏ-1గా ఉన్న విశాఖ వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ సుధాకర్‌పై వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ నాగార్జునపై ఎస్సీ అట్రాసిటీ కేసు పెడతాం. గ్రూప్-1 అధికారి డి. రమేష్‌ను వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా నియమించారు. డి. రమేష్‌ను కమిషనర్ పోస్టు నుంచి తప్పించాలి. లేకుంటే డీఓపీటీకి ఫిర్యాదు చేస్తాం. ఆకాశరామన్న ఉత్తరాలతో క్రమశిక్షణా చర్యలు తీసేసుకుంటున్నారు. ప్రభుత్వానికి.. మాకు వచ్చిన గ్యాప్‌ను ఆసరా చేసుకుని కొందరు అధికారులు వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల సంఘాన్ని టార్గెట్ చేశారు. ఆదాయాన్ని పెంచేలా వాణిజ్య పన్నుల శాఖను పునర్ వ్యవస్థీకరించాలని సీఎం జగన్ సూచించారు. సీఎం జగన్ (%జవీ జీూ+ూచీ%) శాఖను పునర్ వ్యవస్థీకరించమంటే.. అధికారులు పునర్ విభజన చేస్తున్నారు. వికేంద్రీకరణ చేయమంటే.. కేంద్రీకృతం చేస్తున్నారు. రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధంగా బదిలీలు జరిగాయి. కాండక్ట్ రూల్స్ ప్రకారం ఉద్యోగుల ధర్నాలు చేయకూడదనేం లేదు. ప్రవర్తనా నియామవళికి లోబడే మేం ధర్నా చేపట్టాం. బదిలీల్లోని అక్రమాలపై చర్యలు తీసుకోమంటే.. మా సంఘంపై చర్యలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. తప్పు చేసిన అధికారులకు సన్మానం చేయాలా..? మేం ఎవరి విధులకు ఆటంకం కలిగించలేదు." అని కేఆర్ సూర్యనారాయణ వివరించారు.

# సర్కార్‌పై సమరమే!

## జత కట్టనున్న ఉద్యోగ సంఘాలు



విజయవాడ, : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో అనుసరిస్తున్న ధోరణిని కలిసి కట్టుగా ప్రశ్నించేందుకు ఉద్యమాన్ని తీవ్రతరం చేసే దిశగా ఏపీజేఏసీ అమరావతి అడుగులు ముందుకు వేసింది. ఉద్యోగ సంఘాలన్నింటినీ ఏకతాటి పైకి తెచ్చేందుకు విశాల వేదికను ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టింది. సహచర జేఏసీలతో కలిసి ఐక్య ఉద్యమాలు సాగించే దిశగా చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో ప్రధానమైన ఏపీజేఏసీని కూడా ఉద్యమ పథంలోకి తీసుకువచ్చి కలిసి పోరాటం చేయటానికి సిద్ధమైంది. ఈ నెల 28న ఏపీ రెవెన్యూ భవన్‌లో రౌండ్ టేబుల్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ సమావేశానికి ఏపీజేఏసీని ఆహ్వానించింది. ఏపీజేఏసీతో పాటు కార్మికవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్న సీఐటీయూ, ఏఐటీయూసీ యూనియన్ల అగ్ర నాయకత్వంతో కూడా ఏపీజేఏసీ అమరావతి చర్చలు జరిపింది. ఇప్పటికే ప్రధానమైన సీపీఎస్ ఉద్యోగ సంఘాల మద్దతును కూడగట్టిన ఈ సంఘం ఈ నెల 25న కలెక్టరేట్ల ముట్టడికి పిలుపునిచ్చింది. ఏప్రిల్ 28న బెజవాడ వేదికగా జరిగే రౌండ్ టేబుల్ చాలా కీలకంగా మారనుంది. అదే రోజు ఉమ్మడి ఐక్యకార్యాచరణ ప్రకటించే అవకాశం ఉంది. గతంలో మాదిరిగా సమష్టిగా ఉద్యమం చేద్దామని ఏపీజేఏసీ అగ్రనాయకత్వానికి ఏపీజేఏసీ అమరావతి విజ్ఞప్తి చేసింది.ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావులతో కూడిన 15 మంది రాష్ట్ర కమిటీ ఏపీఎన్‌జీవో భవన్‌కు వచ్చి ఏపీజేఏసీ చైర్మన్ బండి శ్రీనివాసరావు, ఏపీఎన్‌జీవో అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కేవీ శివారెడ్డిలను కలిసింది. ఉద్యోగుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికి సంబంధించి తాము ఉద్యమం చేస్తున్నామని, తొలిదశ పూర్తయిందని, రెండో దశ ఉద్యమం కొనసాగుతోందని బొప్పరాజు, దామోదరరావులు తెలిపారు. అందరం కలిసి ఏకతాటిపైకి వస్తే తప్ప ప్రభుత్వం స్పందించే పరిస్థితి లేదని చెప్పారు. గతంలో మాదిరిగా ఐక్యపోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉన్నందున తమతో కలిసి రావాలని బండి శ్రీనివాసరావు, శివారెడ్డిలను కోరారు. దీనికి బండి శ్రీనివాసరావు, శివారెడ్డిలు సానుకూలంగా స్పందించారు. సభ్య సంఘాలు, ఏపీఎన్‌జీవో సంఘం నాయకత్వాలతో సమావేశం ఏర్పాటు చేసుకుని తాము కూడా ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ నెల 28న రెవెన్యూ భవన్‌లో రౌండ్ టేబుల్ ఏర్పాటు చేశామని, ఈ కార్యక్రమానికి హాజరుకావాలని బొప్పరాజు విజ్ఞప్తి చేశారు. ఉద్యమాన్ని తీవ్రస్థాయికి తీసుకువెళ్లేందుకు సీఐటీయూ, ఏఐటీయూసీల భాగస్వామ్యాన్ని కూడా ఏపీజేఏసీ అమరావతి కోరింది.ఏపీజేఏసీ అమరావతి అగ్రనాయకత్వం విజయవాడలోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లి సంఘం అగ్రనేతలను కలిసింది. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. రవీంద్రనాథ్, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నేతలతో బొప్పరాజు, దామోదరరావులు సమావేశమయ్యారు. ఆ తర్వాత సీఐటీయూ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నర్సింగరావు, అధ్యక్షులు ఏవీ నాగేశ్వరరావు, సీఐటీయూ అనుబంధ సంఘాల నేతలతో బొప్పరాజు, దామోదరరావులు భేటీ అయ్యారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల దుస్థితిని వివరించారు. రౌండ్ టేబుల్‌కు రావాలని కోరారు. దీనికి ఏఐటీయూసీ, సీఐటీయూ అగ్రనేతలు సైతం సానుకూలంగా స్పందించారు.

# రాజధాని అమరావతి విషయంలో ఎందుకంత హడావుడి?

అమరావతి : రాజధాని అమరావతి విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వేసిన ఎస్ఎల్‌పీ సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉండగా.. హడావుడిగా రాజధాని మాస్టర్ ప్లాన్‌ను సవరించి ఆర్-5 జోన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏముందని హైకోర్టు ప్రశ్నించింది. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలప్రజలకు రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చే నిమిత్తం గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లకు 1,134 ఎకరాలు బదలాయించేందుకు సీఆర్డీఏ కమిషనర్‌కు అనుమతిస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన వ్యాజ్యాల విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. భూబదలాయింపు, ఇళ్లస్థలాల కేటాయింపును నిలువరించాలని రైతులు బెజవాడ రమేశ్‌బాబు, ఆలూరి రాజేశ్, యు.శివయ్య, కట్టెపోగు రాజేశ్, కుర్రా బ్రహ్మం, కట్టా రాజేంద్రవరప్రసాద్ వేసిన అనుబంధ పిటిషన్లపై ఇరుపక్షాల వాదనలు ముగియడంతో ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్.జయసూర్యతో కూడిన ధర్మాసనం ఆదేశాలిచ్చింది. రైతుల తరపున సీనియర్ న్యాయమూర్తులు దేవదత్ కామత్, వీఎస్ఆర్ ఆంజేయులు, న్యాయవాదులు జోతిరత్న అనుమోలు, సంజయ్ సూరనేని, కారుమంచి ఇంద్రనీల్‌బాబు వాదనలు వినిపించారు. పేదల ఇళ్లకోసం ఐదు శాతం భూమిని ఇవ్వడాన్ని తాము వ్యతిరేకరించడం లేదన్నారు. రెసిడెన్షియల్ జోన్‌లో సీఆర్‌డీఏ వద్ద 2 వేల ఎకరాల ల్యాండ్‌బ్యాంకు ఉందన్నారు. అక్కడ ఆర్థికంగా వెనుకబడిన వారికి ఇళు నిర్మించి ఇస్తే అభ్యంతరం లేదని తెలిపారు. మాస్టర్ ప్లాన్‌లో భాగమైన ఎలక్ట్రానిక్ సిటీ, నాన్ పొల్యూటెడ్ ఇండస్ట్రియల్ జోన్లలో ఇళ్ల స్థలాలు ఇవ్వడాన్నే తాము వ్యతిరేకరిస్తున్నామన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం పూర్తి సమాచారాన్ని కోర్టు ముందు ఉంచడం లేదని.. సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీపై తేలేవరకు ఇళ్ల స్థలాల కేటాయింపుపై స్టే విధించాలని అభ్యర్థించారు. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వకేట్ జనరల్ (ఏఏజీ) పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, సీఆర్‌డీఏ తరఫున న్యాయవాది కాసా జగన్మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఏఏజీ మహాభారతాన్ని ప్రస్తావిస్తూ.. ఆ రోజు పాండవులు ఐదూళ్లు అడిగారని.. ఇప్పుడు తాము చట్టప్రకారం ఆర్థికంగా వెనుకబడిన తరగతుల ఇళ్ల నిర్మాణం కోసం 5 శాతం భూమి ఇవ్వాలని మాత్రమే కోరుతున్నామని తెలిపారు. తమ ముఖ్యమంత్రి శ్రీకృష్ణుడివంటివారని కీర్తించారు. ధర్మాసనం స్పందిస్తూ.. ఆ రోజు కృష్ణుడికి అన్నీ తెలిసి కూడా కురుక్షేత్ర యుద్ధాన్ని ఆపలేదని వ్యాఖ్యానించింది. ఇప్పుడు కూడా సీఆర్‌డీఏ, రైతుల మధ్య ఏం జరుగుతుందో తెలిసి చూస్తూ ఊరుకుంటున్నారని పేర్కొంది. హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని.. అందులో భాగంగానే ఇళ్లస్థలాలు ఇస్తున్నామని ఏఏజీ అన్నారు. ధర్మాసనం జోక్యం చేసుకుని.. 'హైకోర్టులో న్యాయవాదులకు కనీస సదుపాయాలు లేవని గుర్తు చేసింది. వారికి బార్ రూమ్, అడ్వకేట్ జనరల్ (ఏజీ) కార్యాలయం, కార్లు పెట్టుకోవడానికి పార్కింగ్ షెడ్ వంటివి కూడా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటి గురించి ఎందుకు పట్టించుకోవడం లేదు? న్యాయవాదుల్లో కేవలం 5శాతం మంది మాత్రమే ఆర్థికంగా ఉన్నతస్థానంలో ఉన్నారు. మిగిలిన 95శాతం ఆర్థికంగా వెనుకబడినవారే. వారికి సదుపాయాలు కల్పించే విషయాన్ని కూడా ఆలోచించాలి' అని సూచించింది. రాష్ట్ర విభజన నేపథ్యంలో ఇంకా చాలా సమస్యలు పరిష్కారం కాలేదని, లక్ష కోట్ల రూపాయాలు విలువ చేసే ఆస్తులు పక్క రాష్ట్రంలో ఉండిపోయాయని కాసా జగన్మోహన్‌రెడ్డి వివరించగా.. అందుకేనా ప్రతి హైదరాబాద్ వెళ్తున్నారని ధర్మాసనం




ప్రశ్నించింది. ప్రభుత్వం వేసిన ఎస్ఎల్‌పీ సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉండగా.. హడావుడిగా ఇళ్లస్థలాలు కేటాయింపు నిమిత్తం భూమిని కలెక్టర్లకు బదలాయించాల్సిన అవసరం ఏముందని ఏఏజీని అడిగింది. ఇరుపక్షాల వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వు చేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. రైతులతో చేసుకున్న ఒప్పందానికి అనుగుణంగా రాజధాని ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు నవనగరాలను అభివృద్ధి చేసి రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వాల్సిన చట్టబద్ధమైన బాధ్యత సీఆర్‌డీఏపై ఉందని రైతుల తరఫు న్యాయవాదులు అంతకుముందు స్పష్టం చేశారు. ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు ఇళ్లస్థలాల కేటాయింపు గురించి మాస్టర్ ప్లాన్‌లో ప్రస్తావించలేదని ఏఏజీ తెలిపారు.

# ఆరోగ్యశ్రీ బిల్లులు

## చెల్లించకుంటే సేవలు బంద్

అమరావతి: "నెట్‌వర్క్ ఆస్పత్రులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించ డంతో పాటు ఈ నెలాఖరులోగా బిల్లులు విడుదల చేయాలి. లేకుంటే ఆరో గ్య శ్రీ కింద వైద్య సేవలు చేయలేం" అని ఆంధ్రప్రదేశ్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల అసోసియేషన్ హెచ్చరించింది. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈవో ఎంఎన్ హరీంద్రప్రసాద్‌కు ఈ మేరకు లేఖ రాసింది. నెట్‌వర్క్ ఆస్పత్రులన్నీ తీవ్రమైన ఆర్థిక ఒత్తిడితో కొట్టుమిట్టాడుతున్నాయని, చివరికి డాక్టర్లకు, ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితికి వచ్చాయని ఆవేదన వ్యక్తం చేసింది. కొంతకాలంగా ఆరోగ్యశ్రీ ట్రస్ట్ నెట్‌వర్క్ ఆస్పత్రులకు పూర్తిస్థాయి లో బిల్లులు చెల్లించడం లేదు. కోట్ల రూపాయలు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో అసోసియేషన్.. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈవోకు ఘాటు లేఖ రాసింది. 2022 జూలై తర్వాత ఉద్యోగుల హెల్త్ స్కీమ్‌కు సంబంధించిన బిల్లులు చెల్లించలేదని పేర్కొంది. ఆగస్టు 2022 తర్వాత ఆరోగ్యశ్రీ బిల్లులు విడుదల చేయలేదని తెలిపింది. కాగా అసోసియేషన్ లేఖ రాసిన విషయాన్ని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కొట్టిపారేసింది. తమకు ఎవరూ ఎలాంటి నోటీసులూ ఇవ్వలేదని, ఈ ప్రచారంలో నిజం లేదని పేర్కొంది.

# చరిత్ర సృష్టించిన సూర్యకుమార్ యాదవ్!

టీమిండియా స్టార్ బ్యాటర్, మిస్టర్ 360 సూర్యకుమార్ యాదవ్ చరిత్ర సృష్టించాడు. టీ20 ఫార్మాట్‌లో 'క్రికెటర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును రెండుసార్లు అందుకున్న ఏకైక క్రికెటర్‌గా నిలిచాడు. 2023లో అద్భుతమైన ప్రదర్శనకు గాను 'క్రికెటర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును సూర్యకు ఐసీసీ అందించింది. 2023లో 18 గేమ్‌లలో రెండు సెంచరీలతో సహా 733 పరుగులు చేశాడు. 2022లో కూడా ఈ అవార్డును సూర్యకుమార్ గెలుచుకున్నాడు. క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును ఐసీసీ 2021 నుంచి బహూకరిస్తుంది. 2021లో పాకిస్థాన్ వికెట్ కీపర్ మహ్మద్ రిజ్వాన్ ఈ అవార్డును అందుకున్నాడు. మెన్స్ టీ20 క్రికెట్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు జింబాబ్వే ఆటగాడు సికందర్ రజా, ఉగాండా సంచలనం అల్పేష్ రంజానీ, న్యూజిలాండ్ బ్యాటర్ మార్క్ చాప్‌మన్‌లతో పాటు సూర్యకుమార్ యాదవ్ ఎంపికయ్యారు. ఐసీసీ ఓటింగ్ అకాడమీ, గ్లోబల్ మీడియా ప్రతినిధులతో కూడిన ప్యానెల్ మరియు ప్రపంచ క్రికెట్ అభిమానుల ఓటింగ్ తర్వాత సూర్య విజేతగా ఎంపికయ్యాడు. అంతకుముందు 2023 సంవత్సరానికి టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్‌కు సూర్యకుమార్ యాదవ్‌ను కెప్టెన్‌గా ఐసీసీ ఎంచుకుంది.




దక్షిణాఫ్రికా సిరీస్‌లో గాయపడిన సూర్య టీమిండియాకు దూరమైన సంగతి తెలిసిందే. ఆ గాయం నుంచి కోలుకుంటున్న సూర్యకు మరో సమస్య ఉందని తెలిసింది. జనవరి 17న స్పోర్ట్స్ హెర్నియాకు జర్మనీలో శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. ప్రస్తుతం సూర్య కోలుకుంటున్నాడు. సూర్యకుమార్ పూర్తిగా కోలుకోవడానికి కనీసం మరో రెండు నెలల సమయం పడుతుందమీ సమాచారం. ఐపీఎల్ 2024 ప్రారంభ సమయానికి పూర్తి ఫిట్‌నెస్ సాధించలేకపోవచ్చు. అయితే టీ20 ప్రపంచకప్ 2024 సమయానికి అతడు అందుబాటులో ఉంటాడు.

# టీమిండియాలో ఐపీఎల్ స్టార్:

## విరాట్ కోహ్లీకి రీప్లేస్

భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటోంది. ఈ నెల 25వ తేదీ నుంచి ఆరంభం కాబోయే టెస్ట్ సిరీస్ కోసం సన్నద్ధమౌతోంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఈ సిరీస్ జరుగనుంది.

అయిదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లాండ్‌ను ఢీ కొట్టబోతోంది భారత్. తొలి మ్యాచ్‌కు ఆతిథ్యాన్ని ఇస్తోంది హైదరాబాద్. ఈ నెల 25వ తేదీన ఉదయం 9:30 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది. ఫిబ్రవరి 2న విశాఖపట్నంలో రెండో టెస్ట్ మ్యాచ్ షెడ్యూల్ అయింది. మూడో మ్యాచ్ ఈ నెల 15వ తేదీన రాజ్‌కోట్‌లో, నాలుగో మ్యాచ్ 23న రాంచీలో ముగుస్తాయి. మార్చి 7వ తేదీన హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో అయిదో మ్యాచ్ జరుగుతుంది.

ఈ సిరీస్‌కు రోహిత్ శర్మ కెప్టెన్సీని వహిస్తోన్నాడు. దీని తరువాత ఐపీఎల్ 2024 సిరీస్ మొదలవుతుంది. మార్చి 23వ తేదీ నుంచి ఐపీఎల్ ఉంటుంది. టెస్ట్ సిరీస్ ముగిసిన వెంటనే ఐపీఎల్ జాతర ఆరంభమౌతుంది. స్వదేశంలో జరగబోయే టెస్ట్ సిరీస్‌లో ఇంగ్లాండ్‌ను మట్టికరిపించడానికి భారత జట్టు రంగం సిద్ధం చేసుకుంది.

తొలి రెండు టెస్టుల కోసం విరాట్ కోహ్లీ దూరమైన విషయం తెలిసిందే. తొలి రెండు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండట్లేదని ఇప్పటికే ప్రకటించాడు. హైదరాబాద్, విశాఖపట్నంలల్లో తొలి రెండు టెస్టుల నుంచి తన పేరును ఉపసంహరించుకుంటోన్నట్లు వెల్లడించాడు. తుది జట్టు కోసం తన పేరును పరిశీలించొద్దని బీసీసీఐకి విజ్ఞప్తి చేశాడు. దీనికి గల కారణాలను వెల్లడించలేదు విరాట్ కోహ్లీ. వ్యక్తిగత కారణాలతో ఇంగ్లాండ్‌తో జరిగే తొలి రెండు టెస్టుల నుంచి తప్పుకొంటోన్నట్లు వివరించాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన టీ20 సిరీస్ తొలి మ్యాచ్‌కూ డుమ్మా కొట్టాడీ బ్యాటింగ్ మెషీన్. ఇప్పుడు మళ్లీ అదే దారి పట్టాడు. బలమైన ఇంగ్లాండ్‌తో ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోన్న




టెస్ట్ సిరీస్ తొలి రెండు మ్యాచ్‌ల నుంచి వైదొలిగాడు.

విరాట్ కోహ్లీ స్థానంలో రజత్ పటిదార్‌ను ఎంపిక చేసింది బీసీసీఐ. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున ఐపీఎల్ టోర్నమెంట్లను ఆడుతున్నాడీ మధ్యప్రదేశ్ బ్యాటర్. గత ఏడాదే టీమిండియా తరఫున వన్డే ఇంటర్నేషనల్స్‌లోనూ అడుగుపెట్టాడు. దక్షిణాఫ్రికాతో సిరీస్‌కు ఎంపికయ్యాడు. ఇప్పుడు టెస్టుల్లో అరంగేట్రానికి రెడీ అయ్యాడు.

భారత్ ఏ జట్టుకు ప్రాతినిథ్యాన్ని వహించిన రజత్ పటిదార్.. ఇంగ్లాండ్ లయన్స్‌పై అదరగొట్టిన విషయం తెలిసిందే. బ్యాక్ టు బ్యాక్ సెంచరీలను బాదాడు. తొలి మ్యాచ్‌లో 111, రెండో మ్యాచ్‌లో 151 పరుగులు చేశాడు. ఫుల్ ఫామ్‌ను కొనసాగిస్తోన్న నేపథ్యంలో అతన్ని టెస్టుల్లోకి తీసుకుంది బీసీసీఐ.

నిజానికి విరాట్ కోహ్లీ స్థానాన్ని వెటరన్ బ్యాటర్ చేతేశ్వర్ పుజారా, అజింక్య రహానె, రంజీ స్టార్ ప్లేయర్ సర్ఫరాజ్ ఖాన్‌తో భర్తీ చేయొచ్చంటూ మొదట్లో వార్తలొచ్చాయి గానీ.. వాటన్నింటి కంటే భిన్నంగా రజత్ పటిదార్ వైపే బీసీసీఐ మొగ్గు చూపింది. ఈ సాయంత్రానికి అతను హైదరాబాద్‌కు చేరుకుంటాడు. జట్టుతో కలుస్తాడు.

# విండీస్‌తో టీ20 సిరీస్‌కు ఆసీస్ జట్టు ప్రకటన..

## కెప్టెన్ ఎవరంటే..?

స్వదేశంలో వెస్టిండీస్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం 14 మంది సభ్యుల ఆస్ట్రేలియా జట్టును ఇవాళ (జనవరి 24) ప్రకటించారు. ఈ సిరీస్ కోసం ఆసీస్ సెలెక్టర్లు రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్‌కు విశ్రాంతి కల్పించారు.

కమిన్స్ గైర్హాజరీలో ఆసీస్ జట్టును మిచెల్ మార్ష్ ముందుండి నడిపించనున్నాడు. ఈ సిరీస్‌కు కమిన్స్‌తో పాటు రెగ్యులర్ ఆటగాళ్లు మిచెల్ స్టార్క్,స్టీవ్ స్మిత్ కూడా దూరంగా ఉండనున్నారు.

సెలెక్టర్లు స్టార్క్, స్మిత్‌లకు కూడా విశ్రాంతి కల్పించారు. ఇటీవలే టెస్ట్, వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించిన డేవిడ్ వార్నర్ జట్టులో చోటు పదిలం చేసుకోగా.. ఇటీవలే ఆసుపత్రిపాలైన గ్లెన్ మ్యాక్స్‌వెల్, పేసర్ నాథన్ ఇల్లిస్ తిరిగి జట్టులోకి వచ్చారు. బిగ్‌బాష్ లీగ్ 2023-24లో భీకర ఫామ్‌లో ఉండిన మ్యాట్ షార్ట్.. డేవిడ్ వార్నర్‌తో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశం ఉంది.

కాగా, విండీస్‌తో టీ20 సిరీస్ ఫిబ్రవరి 9, 11, 13 తేదీల్లో హెూబర్ట్, అడిలైడ్, పెర్త్ వేదికలుగా జరుగనుంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా జట్టు విండీస్‌తో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడుతుంది. తొలి టెస్ట్‌లో ఆసీస్.. విండీస్‌ను 10 వికెట్ల తేడాతో మట్టికరిపించి, సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది. టెస్ట్ సిరీస్ అనంతరం ఆసీస్-విండీస్‌లు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో తలపడతాయి.

వన్డే సిరీస్ మెల్‌బోర్న్, సిడ్నీ, కాన్‌బెర్రా వేదికలుగా ఫిబ్రవరి 2, 4, 6 తేదీల్లో జరుగనుంది. వన్డే సిరీస్ కోసం ఆసీస్ జట్టును ఇదివరకే ప్రకటించారు. ఈ సిరీస్‌కు కూడా కమిన్స్ దూరంగా ఉండనుండగా..




అతని గైర్హాజరీలో స్టీవ్ స్మిత్ ఆసీస్ వన్డే జట్లును ముందుండి నడిపించనున్నాడు.

**విండీస్‌తో టీ20 సిరీస్‌కు ఆసీస్ జట్టు..**

మిచెల్ మార్ష్ (కెప్టెన్), సీన్ అబాట్, జేసన్ బెహ్రెన్‌డార్ఫ్, టిమ్ డేవిడ్, నాథన్ ఎల్లిస్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, గ్లెన్ మాక్స్‌వెల్, మాట్ షార్ట్, మార్కస్ స్టోయినిస్, మాథ్యూ వేడ్, డేవిడ్ వార్నర్, ఆడమ్ జంపా

**విండీస్‌తో సిరీస్‌కు ఆసీస్ వన్డే జట్టు..**

స్టీవెన్ స్మిత్ (కెప్టెన్), సీన్ అబాట్, జేవియర్ బార్ట్‌లెట్, నాథన్ ఎల్లిస్, కామెరాన్ గ్రీన్, ఆరోన్ హార్డీ, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మార్నస్ లాబుస్‌చాగ్నే, జేక్ ఫ్రేజర్-మెక్‌గర్క్, లాన్స్ మోరిస్, మాట్ షార్ట్, ఆడమ్ జంపా

# ఉప్పల్‌లో ఆడబోయే 'బజ్‌బాల్' బాబులు వీళ్లే..

## తొలి టెస్టుకు ఫైనల్ లెవన్ ప్రకటించిన ఇంగ్లాండ్

ఇండియా- ఇంగ్లండ్ మధ్య గురువారం (జనవరి 25) నుంచి హైదరాబాద్ లోని ఉప్పల్ స్టేడియం వేదికగా మొదలుకావాల్సి ఉన్న తొలి టెస్టుకు ఇంగ్లండ్ తుది జట్టును ప్రకటించింది.

పిచ్ స్పిన్‌కు అనుకూలించే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో ఇంగ్లండ్ ఏకంగా ముగ్గురు స్పిన్నర్లను ఫైనల్ లెవన్ లో చోటు కల్పించింది. ఇంగ్లండ్ వెటరన్ పేసర్ జేమ్స్ అండర్సన్‌తో పాటు రాబిన్సన్ కూడా బెంచ్‌కే పరిమితం కానున్నారు. స్టోక్స్ సేన తరఫున ఒక్కడంటే ఒక్కడే స్పెషలిస్ట్ పేసర్‌ను ఎంచుకోవడం గమనార్హం. పేస్ బాధ్యతలను మార్క్ వుడ్ మోయనున్నాడు.

ఉప్పల్ పిచ్ స్పిన్‌కు అనుకూలిస్తుందన్న అంచనాలతో బెన్ స్టోక్స్.. రిహాన్ అహ్మద్, టామ్ హర్ట్లీ, జాక్ లీచ్‌ను తుదిజట్టులో చేర్చాడు. ఇందులో జాక్ లీచ్‌కు ఇదివరకే భారత పిచ్‌లపై ఆడిన అనుభవముంది. అహ్మద్ రెండేండ్ల క్రితమే టెస్టులలో ఎంట్రీ ఇచ్చాడు. 24 ఏండ్ల టామ్ హర్ట్లీ రేపటి టెస్టులో అరంగేట్రం చేయనున్నాడు. వీరితో పాటు




జట్టులో జో రూట్ కూడా పార్ట్ టైమ్ స్పిన్నర్‌గా బరిలోకి దిగే అవకాశాలున్నాయి. ఐదుగురు స్పెషలిస్టు బ్యాటర్లు (క్రాలే, డకెట్, పోప్, రూట్, బెయిర్ స్టో) , ఓ ఆల్ రౌండర్ (బెన్ స్టోక్స్), వికెట్ కీపర్ బ్యాటర్ (బెన్ ఫోక్స్), ముగ్గురు స్పిన్నర్లు, ఒక్క పేసర్‌తో ఇంగ్లండ్.. ఉప్పల్‌లో తమ బజ్‌బాల్‌ను ఆడనుంది.

# భారత్‌తో తొలి టెస్టు.. ఇంగ్లండ్ తుది జట్టు ప్రకటన!

భారత్-ఇంగ్లండ్ మధ్య ఐదు టెస్టుల సిరీస్‌కు సమయం అసన్నమైంది. ఈ హైవోల్టేజ్ సిరీస్‌లో భాగంగా తొలి టెస్టు జనవరి 25 నుంచి హైదరాబాద్ వేదికగా ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ కోసం ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు తమ తుది జట్టును ఒక రోజు ముందే ప్రకటించింది. తొలి టెస్టుకు వెటరన్ పేసర్ జేమ్స్ ఆండర్సన్ దూరమయ్యాడు. ఆండర్సన్ స్థానంలో స్పీడ్ స్టార్ మార్క్ వుడ్‌కు మేనేజ్‌మెంట్ ఛాన్స్ ఉంది.కాగా ఈసీబీ ప్రకటించిన ప్లేయింగ్ ఎలెవన్‌లో స్పెషలిస్టు ఫాస్ట్ బౌలర్ మార్క్ వుడ్ ఒక్కడే కావడం గమనార్హం. అనూహ్యంగా ఉప్పల్ టెస్టులో ఇంగ్లండ్ ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగనుంది. స్పినర్ల కోటాలో రెహాన్ అహ్మద్, జాక్ లీచ్, టామ్ హర్ట్లీ చోటు దక్కింది.

ఇక ఈ మ్యాచ్ కోసం ఇరు జట్లు నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నాయి.భారత్‌తో తొలి టెస్టుకు ఇంగ్లండ్ జట్టు: జాక్ క్రాలీ,




బెన్ డకెట్, ఒల్లీ పోప్, జో రూట్, జానీ బెయిర్‌స్టో, బెన్ స్టోక్స్ (కెప్టెన్), బెన్ ఫోక్స్ (వికెట్ కీపర్), రెహాన్ అహ్మద్, టామ్ హార్ట్లీ, మార్క్ వుడ్, జాక్ లీచ్

# అయ్యో అల్కరాజ్.. ఆస్ట్రేలియా ఓపెన్‌లో

## భారీ షాక్.. సెమీస్‌కు జ్వెరెవ్..

స్పెయిన్ యువ సంచలనం, గతేడాది వింబుల్డన్ ట్రోఫీ నెగ్గి భావి టెన్నిస్ తారగా ఎదుగుతున్న కార్లోస్ అల్కరాజ్‌కు భారీ షాక్.

మెల్‌బోర్న్ వేదికగా జరుగుతున్న ఆస్ట్రేలియా ఓపెన్‌లో అల్కరాజ్.. క్వార్టర్స్‌లోనే ఇంటిబాటపట్టాడు. రాడ్ లీవర్ ఎరీనా వేదికగా బుధవారం ముగిసిన పురుషుల క్వార్టర్స్‌లో రెండో సీడ్ అల్కరాజ్.. 1-6, 3-6,7-6 (7-2), 4-6 తేడాతో ఆరో సీడ్ జర్మన్ ప్లేయర్ అలెగ్జాండర్ జ్వెరెవ్ చేతిలో ఓడిపోయాడు.

తొలి రెండు సెట్లు కోల్పోయినా మూడో రౌండ్‌లో పుంజుకున్న అల్కరాజ్.. నాలుగో సెట్‌లో మళ్లీ తడబడి పరాభవాన్ని మూటగట్టుకున్నాడు. 3 గంటల 6 నిమిషాల పాటు జరిగిన ఈ పోరులో జ్వెరెవ్ ఆదినుంచే దూకుడుగా ఆడాడు. ఈ మ్యాచ్‌కు ముందువరకూ జ్వెరెవ్‌కు టాప్ %--% 5 సీడ్ ఆటగాళ్లతో పది మ్యాచ్‌లు ఆడితే అందులో ఒక్కటి కూడా గెలవలేదు. కానీ తాజాగా అల్కరాజ్‌ను ఓడించడం విశేషం. సెమీస్‌లో జ్వెరెవ్.. మూడో సీడ్ రష్యన్ ప్లేయర్ డేనియల్ మెద్వెదెవ్‌తో తలపడతాడు.

మరో సెమీస్‌లో మెద్వెదెవ్.. 7-6 (7-4), 2-6, 6-3, 5-7, 6-4 తేడాతో తొమ్మిదో సీడ్ హుర్కాక్జ్‌ను ఓడించాడు. ఇద్దరిమధ్యా హెూరాహెూరిగా సాగిన ఈ పోరులో తొలి సెట్‌లో మెద్వెదెవ్ నెగ్గగా.. రెండో సెట్‌ను ప్రత్యర్థికి అప్పగించాడు. మళ్లీ మూడో సెట్‌లో మెద్వెదెవ్ గెలవగా నాలుగో సెట్‌ను హుర్కాక్జ్ గెలవడంతో మ్యాచ్ రసవత్తరంగా




మారింది. మెద్వెదెవ్ ఆఖరి సెట్‌తో పాటు మ్యాచ్‌నూ సొంతం చేసుకున్నాడు.

అల్కరాజ్ - జ్వెరెవ్‌ల పోరుతో క్వార్టర్స్ మ్యాచ్‌లు ముగిశాయి. పురుషుల సెమీస్‌లో శుక్రవారం (జనవరి 26) టాప్‌సీడ్ జొకోవిచ్.. ఇటలీ ప్లేయర్, నాలుగో సీడ్ సిన్నర్‌ను ఢీకొననుడన్నాడు. మరో సెమీస్‌లో మెద్వెదెవ్‌తో జ్వెరెవ్ ఢీకొంటాడు. మహిళల సింగిల్స్‌లో అమెరికా సంచలనం కోకో గాఫ్‌తో డిఫెండింగ్ ఛాంపియన్ అరీనా సబలెంకతో అమీతుమీ తేల్చుకోనుంది. మరో పోరులో ఉక్రెయిన్ ప్లేయర్, అన్‌సీడెడ్ డయానా యస్త్రమెస్కతో చైనా సంచలనం 12వ సీడ్ కెన్విన్ జెంగ్‌తో ఢీకొననుంది.

# ఏంటీ సానియా మీర్జా ఇంత ఆస్తి సంపాదించిందా..?

ప్రముఖ టెన్నిస్ క్రీడాకారిణీ సానియా మీర్జా వైవాహిక జీవితం విషాదాంతంగా ముగిసిన సంగతి అందరికి తెలిసిందే. సానియా మీర్జా తన 15 ఏళ్ల దాంపత్య జీవితానికి గుడ్ బై చెప్పింది.

భర్త షోయబ్ మాలిక్ మరో పెళ్లి చేసుకోవడంతో .. అతనితో సానియా మీర్జా బంధం తెగిపోయినట్టు అయింది. షోయబ్ మాలిక్ పాకిస్థాన్‌కు చెందిన హీరోయిన్ సనా జావేద్‌ను వివాహం చేసుకున్నాడు.

సనా జావేద్‌తో షోయబ్ మాలిక్ ఎఫైర్ కారణంగానే సానియా మీర్జా భర్తతో విడిపోయిందనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విడాకులపై సానియా మీర్జా తండ్రి ఇమ్రాన్ మీర్జా స్పందించారు. సంప్రదాయం ప్రకారమే సానియా మీర్జా తన భర్త నుంచి విడాకులు తీసుకుందని ఆయన తెలిపారు. ఇదిలా ఉంటే సానియా మీర్జా ఆస్తులకు సంబంధించి ఓ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.

1999లో కెరీర్ ప్రారంభించిన సానియా మీర్జా ఆస్తులను గట్టిగానే కూడబెట్టినట్టు లెక్కలు చెబుతున్నాయి. టెన్నిస్ మొదలు పెట్టిన తరువాత సానియా ఆస్తులు అమాంతం పెరిగాయి. 2023 నాటికి ఆమె నికర సంపద $26 మిలియన్లు. ఇది భారత కరెన్సీలో దాదాపు రూ.210 కోట్లకు సమానం. వీటితో పాటు...మరెన్ని నికర ఆస్తులు ఉన్నట్టు సమాచారం.

టెన్నిస్ కోర్ట్‌లో సాధించిన విజయాలకు వచ్చిన ఆదాయం కంటే వ్యాపార ప్రకటనల ద్వారా సానియాకు వచ్చిన ఆదాయమే ఎక్కువని తెలుస్తోంది. పలు బ్రాండ్స్‌కు ఎండార్స్‌మెంట్స్ ద్వారా భారీగా ఆదాయాన్ని ఆర్జించింది. ఎకనామిక్ టైమ్స్ రిపోర్ట్ ప్రకారం.. 2015లో ప్రపంచ నంబర్ 1గా ఉన్న సమయంలో ఒక్కో వ్యాపార ప్రకటనకు రూ. 60 లక్షల నుంచి రూ. 75 లక్షల వరకు వసూలు చేసిందని సమాచారం. సానియా మీర్జా వ్యాపార ఎండార్స్‌మెంట్స్ జాబితాను ఓసారి పరిశీలిస్తే.. టాటా టీ, టీవీఎస్ స్కూటీ, బోర్న్‌విటా వంటి బ్రాండ్‌లు ఉన్నాయి.ప్రస్తుతం జిందా తిలిస్మత్, లాక్మే ఇండియా, లివోజెన్ వంటి బ్రాండ్‌లకు ప్రచారకర్తగా కొనసాగుతుంది. ఎండార్స్‌మెంట్స్ ద్వారానే సానియా మీర్జా ఏడాదికి రూ.25 కోట్లు సంపాదిస్తుందని DNA రిపోర్ట్ తెలిపింది.

హైదరాబాద్,దుబాయ్‌ల్లో విశాలవంతమైన ఇళ్లు సానియా పేరు మీద ఉన్నట్టు సమాచారం. వీటితో పాటు సానియాకు కార్లంటే పిచ్చి ఉండటంతో ఆమె దగ్గర కోట్లు విలువ చేసే పలు రకాల బ్రాండ్స్ కార్లు కూడా ఉన్నాయి.





# బషీర్‌కు లైన్ క్లీయర్.. ఎట్టకేలకు తీరిన వీసా సమస్య

భారత పర్యటనకు వచ్చిన ఇంగ్లండ్‌కు ఆ దేశ క్రికెట్ బోర్డు గుడ్ న్యూస్ చెప్పింది. తమతో పాటే రావాల్సి ఉన్న యువ స్పిన్నర్ షోయబ్ బషీర్ వీసా జారీలో సమస్యల కారణంగా అబుదాబి నుంచి యూకేకు వెళ్లడం.. యూకే ప్రధానమంత్రి కార్యాలయం కూడా జోక్యం చేసుకోవడం తో అతడికి భారత్‌కు రావడానికి లైన్ క్లీయర్ అయింది. దీంతో బషీర్.. ఈ వారాంతంలో భారత్‌కు రానున్నాడు. హైదరాబాద్ లోనే ఇంగ్లండ్ జట్టుతో కలిసినా బషీర్ మాత్రం తొలి టెస్టును మిస్ అవుతాడు. ఫిబ్రవరి 02 నుంచి విశాఖపట్నం వేదికగా జరగాల్సి ఉన్న రెండో టెస్టులో బషీర్ ఇంగ్లండ్ తరఫున అరంగేట్రం చేసే అవకాశాలున్నాయి.

భారత పర్యటనకు రావడానికంటే ముందే ఇక్కడి స్పిన్ పిచ్‌లను పరిగణనలోకి తీసుకున్న ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) బషీర్‌తో పాటు రిహాన్ అహ్మద్, టామ్ హర్ట్లీలకు యూఏఈలో ప్రత్యేక శిక్షణ ఇప్పించింది. భారత పిచ్‌ల మాదిరిగానే ఉండే అక్కడి పిచ్‌లలో ప్రత్యేక క్యాంప్ ఏర్పాటుచేసింది. ఇండియా టూర్‌కు ఇంగ్లండ్ ప్రకటించిన జట్టులో అతడు కూడా ఉన్నాడు. ఈ మేరకు ఇంగ్లండ్ క్రికెటర్లంతా అబుదాబికి వచ్చి భారత్ ఫ్లైట్ ఎక్కినా అతడు మాత్రం అక్కడే ఆగిపోవాల్సి వచ్చింది.ఇంగ్లండ్‌లోనే పుట్టిపెరిగిన ఈ సర్రే క్రికెటర్ మూలాలు మాత్రం పాకిస్తాన్‌కు చెందినవి. 20 ఏండ్ల ఈ కుర్రాడి తల్లిదండ్రులు పాకిస్తాన్ దేశస్తులు. ఈ కారణంతోనే అతడి వీసా జారీలో సమస్యలు తలెత్తినట్టు తెలుస్తున్నది. గతంలో ఆస్ట్రేలియా క్రికెటర్ ఉస్మాన్ ఖవాజా (ఇతడూ పాకిస్తాన్ మూలాలున్న క్రికెటరే) తో పాటు ఇంగ్లండ్‌కే చెందిన మోయిన్ అలీ, సకిబ్ మహ్మూద్‌లూ వీసా సమస్యలతో ఇబ్బందులుపడ్డారు. తాజాగా బషీర్ కూడా ఆ బాధితుడే. బషీర్‌కు వీసా సమస్యలపై ఇంగ్లండ్ సారథి బెన్ స్టోక్స్ సైతం స్పందించాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**